


TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 11 జూన్ 2026 | వెల : 4/-


# ఇదే 'ఫ్యూచర్'

- గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లతో విరాజిల్లబోతోంది
- టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది
- ఎఫ్‌సీడీఏ కార్యాలయ భవనం ప్రారంకోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లతో విరాజిల్లబోతోంది
- టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది
- ఎఫ్‌సీడీఏ కార్యాలయ భవనం ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



**రంగారెడ్డి**

'భారత్ ఫ్యూచర్ సిటీ ప్రపంచానికి ఓ దిక్సూచిగా మారబోతోంది. గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లు, ఏఐ, ఫార్చ్యూన్-- 500 కంపెనీలతో విరాజిల్లబోతోంది. టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి వేదికగా నిలవబోతోంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో పోటీ పడేలా ఎనిమిదేళ్లలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసుకోవాలని, ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. బుధవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వేదికగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి - మిగతా3లో



## నకిలీ నంబర్ ప్లేట్ వాడితే జైలుకే

- చలాన్‌ల నుంచి తప్పించుకునే ఉద్దేశంతో నకిలీ నంబర్ ప్లేట్ వాడకం
- సంగారెడ్డిలో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు
- నెంబర్ ప్లేట్లు మార్చితే జైలుకు వెళ్తారని హెచ్చరిక
- సంగారెడ్డిలో నకిలీ నంబర్ ప్లేట్ గుర్తింపు



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం

- గురువారం పుణెలో శాంతియుత నిరసనలు
- అనంతరం లఖ్‌నవూ, అమృత్‌సర్, జైపుర్, బెంగళూరు నగరాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు
- జూన్ 20న దేశ రాజధానిలో మరోసారి ఆందోళన చేస్తాం
- కాక్రోచ్ జనతా పార్టీ వెల్లడి



## ఇంజినీరింగ్ డ్రాపౌట్- రూ. 4.63 కోట్ల విలువైన ఆస్తులు

- ఎమ్మెల్సీ స్థానానికి నీతిశ్ కుమారుడు నిశాంత్ నామినేషన్
- బిహార్‌లో శాసనమండలి ఎన్నికల నగారా
- పది స్థానాలకు జూన్ 18న పోలింగ్
- ఎన్‌డీఏ తరఫున 9 మంది, ఆర్‌జేడీ తరఫున ఒకరు నామినేషన్ దాఖలు

## ప్రధాని మోదీకి కేంద్ర కేబినెట్ స్టాండింగ్ ఒవేషన్



- దేశాన్ని ఎక్కువ రోజులు పాలించిన నేతకు అభినందనలు
- ప్రధాని మోదీని అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం
- అధిక కాలం పనిచేసిన ప్రధానిగా నిలిచినందుకు అభినందనలు
- ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అత్యంత పెద్ద పరీక్ష
- వినయం, అంకితభావం, కర్తవ్య నిష్ఠ అనేవి ప్రజల నమ్మకాన్ని సంపాదించడానికి అవసరమైన సద్గుణాలు

## భగ్గుమంటున్న పీఓకే, ప్రగతి పథంలో కశ్మీర్

- నియంత్రణ రేఖ వద్ద భిన్నమైన పరిస్థితులు
- పాక్ ఆక్రమిత కశ్మీర్ ఆందోళనలు, హింసాత్మక అల్లర్లు
- ప్రగతి పథంలో భారత్‌లోని జమ్ముకశ్మీర్



## కాంగ్రెస్‌లో తృణమూల్ కాంగ్రెస్ విలీనంపై చర్చలు!?



- కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనంపై వస్తున్న వార్తలు అర్థరహితం
- ఊహాగానాలకు బ్రేక్ వేసిన తృణమూల్ కాంగ్రెస్



## కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్

- రాష్ట్ర రైతాంగానికి సాగు తాగునీరు అందించడానికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టాం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో 30 శాతం పనులు పూర్తి చేశాం
- కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వానికి పేరు రావద్దని.. కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు తెరపైకి తీసుకువచ్చారు.
- కాంగ్రెస్ పాలనలో నిర్మించిన అన్ని ప్రాజెక్టులు గట్టిగా నిలబడ్డాయి
- బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం వాళ్ల హయాంలోనే కూలిపోయింది
- రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

## ప్రైవేటు స్కూళ్ల అడ్డగోలు దోపిడీకి అడ్డుకట్ట ఎలా?




- ఎనిమిదో తరగతికే లక్ష ఫీజు!
- నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, సామగ్రి దందా
- 8 నుంచి పదో తరగతికి రూ.లక్ష పైనే ఫీజు
- ఎల్‌కేజీ పుస్తకాల సెట్‌కు రూ.3 వేలు వసూలు

**హైదరాబాద్**

పిల్లలకు ఉత్తమ విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆశయాన్ని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అవకాశంగా మలుచుకుంటున్నాయి. ప్రతి ఏడాది ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ మధ్యతరగతి, పేద వర్గాలపై అధిక భారాన్ని మోపుతున్నాయి. రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో చాలా వాటిలో సీబీఎస్?ఈ, ఒలంపియాడ్?, ఐఐటీ ఫౌండేషన్?, టెక్నో, ఐఐటీ ఫౌండేషన్? పేరిట ప్రచారంతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. నర్సరీ, ఎల్?కేజీ, యూకేజీల్లోనే రూ.50 వేలలోపు వసూలు చేస్తున్నారు. ఇక కొత్త అడ్మిషన్? అయితే అదనంగా రూ.2 వేల వరకు చెల్లించాల్సిందేనని తేల్చి చెబుతున్నారు.
జగిత్యాలకు చెందిన లక్ష్మీనారాయణది దిగువ మధ్యతరగతి కుటుంబం. స్థానికంగా ఓ వస్త్ర దుకాణంలో గుమాస్తాగా పని చేస్తున్నారు. తన కుమార్తె నాలుగో తరగతి, కుమారుడు 8వ తరగతి చదువుతున్నారు. అక్కడే ఓ ప్రైవేట్ పాఠశాలలో చేర్పించడానికి వెళ్లగా నాలుగో తరగతికి - మిగతా3లో



## భూగర్భ జలాలను పెంచేందుకు ఇస్రో ప్రాజెక్ట్

- రోడ్లపై నీళ్లు నిలవకుండా ప్లాన్?!
- భూగర్భ జలమట్టాల క్షీణతపై పెరుగుతున్న ఆందోళన
- గత ఐదేళ్లలో జిల్లాలో భూగర్భ జలమట్టం సగటున 1.5 నుంచి 2 మీటర్ల వరకు పడిపోయినట్లు అధ్యయనాలు
- రూ.50 లక్షల వ్యయంతో రీఛార్జ్ పిట్‌ల నిర్మాణం

## నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు

- ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదన్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్
- ఉత్తరాది, దక్షిణాది అనే భావనలు పెరిగితే దేశానికి ప్రమాదకరమని వెల్లడి
- ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన పవన్



# ప్రధాని మోదీకి కేంద్ర కేబినెట్ స్టాండింగ్ ఒవేషన్

ప్రధానిగా ఎక్కువ రోజులు దేశాన్ని పాలించి రికార్డు సృష్టించిన నరేంద్ర మోదీని అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం బుధవారం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. అంతేకాదు కేంద్ర మంత్రులు కేబినెట్ సమావేశంలో లేచి నిలబడి ఘనంగా ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రధానిగా నరేంద్ర మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. మొదటి సార్వత్రిక ఎన్నికల తర్వాత అత్యధిక కాలం అంటే వరుసగా 4,398 రోజులపాటు ప్రధానిగా సేవలు అందించిన మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును ఈ రోజుతో మోదీ అధిగమించారు. ఈ నేపథ్యంలో కేబినెట్ మంత్రులు ఆయనపై ప్రశంసల జల్లు కురిపించారు.



### నాకు ఇదే అసలైన పరీక్ష!

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ స్పందిస్తూ, ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అత్యంత పెద్ద పరీక్ష అని పేర్కొన్నారు. ఎక్స్‌లో ఓ సంస్కృత శ్లోకాన్ని ఆయన పోస్టు చేస్తూ దాని భావాన్ని వివరించారు. వినయం, అంకితభావం, కర్తవ్య నిష్ఠ అనేవి ప్రజల నమ్మకాన్ని సంపాదించడానికి అవసరమైన సద్గుణాలు అని అన్నారు.

"ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అతిపెద్ద పరీక్ష. వినయం, అంకితభావం, కర్తవ్య నిష్ఠతో నిరంతరం పనిచేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందుతాడు. 'సదనురక్తప్రకృతిః ప్రజాపాలనతత్పరః వినీతాత్మా హి నృపతిర్భూయసీం శ్రియమశ్నుతే'– దీని అర్థం ఏమిటంటే, ఎవరైతే ఎల్లప్పుడూ ప్రజల సంరక్షణకు అంకితమవుతారో, వినయపూర్వకమైన మనస్తత్వం కలిగిన ఆ పాలకుడే మరింత గొప్ప సంపదను, శ్రేయస్సును పొందుతాడు."

### స్వతంత్ర భారత చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం!

ప్రధాని మోదీ సాధించిన ఈ ఘనతపై ఎన్‌డీఏ నేతలతోపాటు, వివిధ దేశాల నేతలు, పలు రంగాల ప్రముఖులు నుంచి అభినందనలు తెలియజేశారు. మాజీ రాష్ట్రపతి రామ్?నాథ్ కోవింద్ మాట్లాడుతూ, "మోదీ 12 ఏళ్ల పాలనా కాలాన్ని స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఒక గొప్ప మైలురాయి" అని అభివర్ణించారు. వలస రాజ్యాల పాలన వల్ల భారతీయులలో నాటుకుపోయిన న్యూనతా భావాన్ని దూరం చేయడానికి మోదీ సర్కార్ చేసిన కృషిని ఆయన కొనియాడారు.

### ప్రత్యేక ప్రార్థనలు

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, మన్సుఖ్ మాండవీయ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్త సహా వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు బీజేపీ నేతలు ప్రధాని మోదీ తరపున ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవాలయాల్లో మోదీ తరపున పూజలు నిర్వహించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్? సింగ్ చౌహాన్? మాట్లాడుతూ, భారత్?లో అత్యధిక కాలం సేవలు అందించిన ఎన్నికైన ప్రధానిగా మోదీ నిలవడంపై ప్రశంసలు కురిపించారు. ఇది మోదీ పట్ల కోట్లాది మంది భారతీయుల ప్రేమ, నమ్మకం, అపారమైన ప్రజా మద్దతుకు నిదర్శనమని అన్నారు. ప్రధాని మోదీ సాగించిన ఈ 4,399 రోజుల ప్రయాణం శక్తివంతమైన, సంపన్నమైన, అభివృద్ధి చెందిన, స్వయంసమృద్ధ (ఆత్మనిర్భర్?) భారత్ నిర్మాణంలో ఒక 'సువర్ణ అధ్యాయం' అని ఆయన కొనియాడారు.

భారత్?ను అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించిన నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ వేదికపై భారత్ ఎదుగుదలకు మోదీ చేస్తున్న అపారమైన కృషిని మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం కొనియాడారు. ఇక భారత్?లో అమెరికా రాయబారిగా ఉన్న సెర్గియో గోర్? కూడా మోదీపై ప్రశంసలు కురిపించారు. "భారత్?లో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన నరేంద్ర మోదీకి అభినందనలు. ఈ ఘనత దశాబ్దాలుగా ఆయన అంకితభావంతో చేసిన ప్రజాసేవకు, బలమైన నాయకత్వానికి నిదర్శనం. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు" అని అన్నారు.

# భూగర్భ జలాలను పెంచేందుకు ఇస్రో ప్రాజెక్ట్

ఛత్తీస్‌గఢ్‌లోని పారిశ్రామిక జిల్లా కోర్బాలో భూగర్భ జలమట్టాల క్షీణిస్తుండడంతో భూగర్భ జల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్‌ఐయూఏ) సహకారంతో దీనిని చేపట్టింది. భారీ బొగ్గు గనులు, విద్యుత్ ప్లాంట్ల కార్యకలాపాల కారణంగా గత ఐదేళ్లలో జిల్లాలో భూగర్భ జలమట్టం సగటున 1.5 నుంచి 2 మీటర్ల వరకు పడిపోయినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమృత్ 2.0 మిషన్ కింద కోర్బాను ఎంపిక చేసి భూగర్భ జల వనరుల నిర్వహణ, పట్టణ భూగర్భ జల వనరుల పునరుద్ధరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నారు. ఇది ఎలా సాగుతుందంటే?

### ఇస్రో సహకారంతో రీఛార్జ్ పిట్

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ జలమట్టం అత్యల్పంగా ఉన్న పది ప్రాంతాలను గుర్తించి, రూ.50 లక్షల వ్యయంతో రీఛార్జ్ పిట్‌లను నిర్మించారు. ఈ ప్రాజెక్టు ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచడం, వర్షపు నీటిని సంరక్షించడం, పట్టణాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడాన్ని తగ్గించడం, తాగునీటి సరఫరాను స్థిరంగా కొనసాగించడం, బోర్‌వెల్‌లు ఎండిపోకుండా నివారించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు అధికారులు. జిల్లాలోని ఘంటాఘర్ సమీపంలోని సియాన్ సదన్, పంప్ హౌస్ సహా పది ప్రదేశాలను ఈ ప్రాజెక్ట్? కోసం ఎంపిక చేశారు. ఈ ప్రదేశాల్లో భూగర్భ జలమట్టం చాలా తక్కువగా ఉందని, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే పట్టణ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలను పెంచడానికి సహాయపడుతుందని అన్నారు.

### భూగర్భ జలవనరుల్లోకి చేరేలా

ఈ ప్రాజెక్టులో భాగంగా జల వనరులను పునరుద్ధరించడానికి అనువైన ప్రదేశాలను గుర్తించడానికి ఇస్రో ఉపగ్రహ డేటా, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతలను వినియోగించారు. దీని ద్వారా నీరు భూమిలో ఎంత లోతుకు ఇంకుతుందో నిర్ధారించొచ్చు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఆధునిక రీఛార్జ్ పిట్‌లు, ఇంజెక్షన్ బావులు, ఇంకుడు గుంతలు సైతం నిర్మిస్తున్నారు. ఘంటాఘర్‌లోని సియాన్ సదన్ సమీపంలో సుమారు 100 నుంచి 120 అడుగుల లోతుతో ఇంజెక్షన్ బోర్‌వెల్‌లు తవ్వి, వర్ష కాలంలో వచ్చే నీటిని వాటిలోకి మళ్లించే ఏర్పాట్లు చేశారు. ఇంకా నీరు భూగర్భంలోకి వెళ్లే ముందు శిథిలాలు, మట్టి, రసాయనాలను తొలగించేందుకు సరైన వడపోత వ్యవస్థను అమర్చారు. ఇందుకోసం ఒక మీటరు మందంతో కంకర, ఇసుక పొరలు పోసి నీరు వడపోసి భూగర్భ జలవనరుల్లోకి చేరేలా ఆ వ్యవస్థను రూపొందించారు. ఈ పట్టణ నీటి నిర్వహణ పద్ధతిని "షాల్లో ఆక్విఫర్ మేనేజ్‌మెంట్" అంటారు. ఇది తగ్గిపోతున్న భూగర్భ జల మట్టాలను మెరుగుపరచడానికి పట్టణాల్లో నీరు నిలిచిపోకుండా నివారించడానికి దీనిని ఉపయోగిస్తారు.

### ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం ఇదే

కోర్బాలో సాధారణంగా భూగర్భ జలమట్టం ఉపరితలం నుంచి 3 నుంచి 12 మీటర్ల లోతులో ఉన్నా, బొగ్గు గనులు, పారిశ్రామిక ప్రాంతాలతో వేసవి కాలంలో అది 20 మీటర్ల వరకు పడిపోతుందని అధికారులు చెబుతున్నారు. భారీ వర్షాల సమయంలో రోడ్లపై నీరు నిలిచిపోయే సమస్యలను కూడా ఈ రీఛార్జ్ గుంతలు తగ్గిస్తాయని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా భూగర్భ జలమట్టాల పునరుజ్జీవనమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. దీని ద్వారా పట్టణ ప్రాంతాల్లో నీటి భద్రత మెరుగుపరచడమే కాకుండా భవిష్యత్తులో నీటి కొరతను కూడా గణనీయంగా తగ్గించవచ్చని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశుతోష్ పాండే తెలిపారు.

### రూ. 50 లక్షల వ్యయం

ఇస్రో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ సహకారంతో వీటిని నిర్మిస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశు తోష్ పాండే తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పది ప్రదేశాలను గుర్తించగా, ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. దీని మొత్తం వ్యయం రూ. 50 లక్షలని, ఆరు ప్రాంతాల్లో నిర్మాణం ఇప్పటికే పూర్తవగా, మిగిలిన చోట్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్ట్ భూగర్భ జల మట్టాన్ని పెంచడంలో ఖచ్చితంగా సహాయపడుతుందన్నారు.

# ఇంజినీరింగ్ డ్రాపౌట్- రూ. 4.63 కోట్ల విలువైన ఆస్తులు

బిహార్ మాజీ సీఎం నీతీశ్ కుమారుడు నిశాంత్ కుమార్ చదువు గురించి కీలక విషయం బయటొచ్చింది. నిశాంత్ ఇంజినీరింగ్ విద్యను మధ్యలోనే ఆపేసినట్లు తెలిసింది. జూన్ 18న జరగనున్న బిహార్ శాసనమండలి ఎన్నికలలో పోటీ చేసేందుకు నిశాంత్ కుమార్ సహా మొత్తం 10 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో నిశాంత్ ఎన్నికల అఫిడవిట్‌లో తన విద్య, ఆస్తులను పొందుపర్చారు.



### నిశాంత్ కుమార్ ఆస్తులు ఎంతో తెలుసా?

మంత్రి నిశాంత్ కుమార్ రూ. 4.63 కోట్ల విలువైన చరాస్తులు, స్థిరాస్తులను కలిగి ఉన్నారు. ఇందులో రూ. 17,409 నగదు, రూ. 72,22,805 విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) ఉన్నాయి. అలాగే నిశాంత్ మ్యూచువల్ ఫండ్స్, పోస్ట్ ఆఫీస్‌లోని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్(ఎన్ఎస్‌సీ)లో పెట్టుబడులు పెట్టారు. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, కియా సెల్టోస్ కార్లు ఉన్నాయి. వీటితో పాటు పట్నాలోని నలంద, కంకర్బాగ్, షేక్‌పురా, జగన్‌పురా ప్రాంతాలలో భూమి, ఫ్లాట్లు ఉన్నాయి. నిశాంత్‌పై ఎటువంటి క్రిమినల్ కేసులు లేవు.

### ఇంజినీరింగ్ విద్యను మధ్యలో ఆపేసిన నిశాంత్

నిశాంత్ తన ఉన్నత విద్యను పూర్తి చేయలేదు. ఆయన 1998లో పట్నా సైన్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఆ తర్వాత రాంచీలోని ప్రతిష్టాత్మక బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెస్రాలో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ కోర్సులో చేరారు. అయితే మొత్తం ఎనిమిది సెమిస్టర్లలో ఐదు మాత్రమే పూర్తి చేశారు. 2001లో మధ్యలోనే చదువు మానేయడంతో ఆ కోర్సును పూర్తి చేయలేకపోయారు. దీంతో ఇంజినీరింగ్ డ్రాపౌట్‌గా నిలిచారు.

### తండ్రి రాజీనామాతో రాజకీయాల్లోకి

బిహార్ సీఎంగా ఉన్న నీతీశ్ కుమార్ ఆ పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో నిషాంత్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆ తర్వాత సమ్రాట్ చౌధరీ మంత్రివర్గంలో ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే జేడీయూను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు.

### రూ.19.44 కోట్ల ఆస్తులున్న పవన్ సింగ్

మరోవైపు, భారతీయ జనతా పార్టీకి చెందిన పవన్ సింగ్ ఎమ్మెల్సీ పదవి కోసం నామపత్రాలు దాఖలు చేశారు. ఆ ఎన్నికల ఆఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను పొందుపర్చారు. పవన్ సింగ్ రూ. 19.44 కోట్ల విలువైన చరాస్తులు, స్థిరాస్తులను కలిగి ఉన్నారు. ఆయన వద్ద టయోటా ఫార్చ్యూనర్ లెజెండర్, ల్యాండ్ క్రూయిజర్, మహీంద్రా థార్, స్కార్పియో వంటి కార్లు ఉన్నాయి. సుజుకి స్కూటర్ ఉంది. పవన్ సింగ్‌పై ఆరు కేసులు నమోదయ్యాయి. పట్నా, ఆరా, లఖ్‌నవూ, ముంబయిలలో భూమి, వాణిజ్య భవనాలు, ఫ్లాట్లు ఉన్నాయి. అలాగే రూ. 70 లక్షల విలువైన బంగారం కూడా ఉంది.

బీజేపీకి చెందిన మరో అభ్యర్థి సంజయ్ మయూఖ్‌కి టాటా సఫారీ కారు, 100 గ్రాముల బంగారంతో సహా రూ. 1.76 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. అనుమతి లేకుండా ఊరేగింపు నిర్వహించడం, రోడ్డుపై బైఠాయించడం వంటి ఆరోపణలపై పట్నా పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఓ కేసు నమోదైంది. మరో భారతీయ జనతా పార్టీ నేత అనిల్ ఠాకూర్ తన వద్ద 100 గ్రాముల బంగారం, 600 గ్రాముల వెండి ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రూ. 71,000 విలువైన వ్యవసాయ భూమి ఉన్నట్లు వెల్లడించారు. రూ. 60,000 నగదు, రూ. 1,63,000 బ్యాంక్ డిపాజిట్లు ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాగే రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్, మారుతి డిజైర్ కారు ఉన్నట్లు వెల్లడించారు.

### భారతీ మోహతా ఆస్తులెంతంటే?

జేడీయూ అభ్యర్థి భారతీ మెహతా ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను ప్రకటించారు. తన వద్ద 620 గ్రాముల బంగారం, 700 గ్రాముల వెండి, రూ. 67,000 విలువ చేసే వజ్రం ఉందని పేర్కొన్నారు. నివాస గృహం (ఫ్లాట్), వ్యవసాయ భూమి, టయోటా ఇన్నోవా కారు ఉన్నట్లు భారతీ మోహతా తెలిపారు. మరో జేడీయూ క్యాండిడేట్ లాలన్ ప్రసాద్ వద్ద రూ. 5.60 లక్షల విలువైన చరాస్తులు, రూ. 14.90 లక్షల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. అలాగే 2007లో కొనుగోలు చేసిన మోటార్ సైకిల్, రూ. 1,00,000 విలువైన బంగారు ఉంగరం ఉంది.

### ఆర్‌జేడీ అభ్యర్థిపై 8 క్రిమినల్ కేసులు

మరోవైపు, ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆర్‌జేడీ నాయకుడు సునీల్ సింగ్ తన వద్ద రూ. 10.87 కోట్ల విలువైన చర, స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. అలాగే మారుతి ఎస్టీమ్, హ్యుందాయ్ కార్లతో పాటు రూ. 61 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నాయని స్పష్టం చేసారు. డబుల్ బారెల్ బ్రీచ్ లోడింగ్ షాట్‌గన్, రివాల్వర్ కూడా ఉన్నట్లు ప్రకటించారు. తనపై ఎనిమిది క్రిమినల్ కేసులు నమోదయ్యాయని అఫిడవిట్‌లో పొందుపర్చారు. కాగా, బిహార్ శాసనమండలిలో 10 స్థానాలు ఖాళీ అయ్యాయి. వాటి కోసం నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) తొమ్మిది మంది అభ్యర్థులను బరిలోకి దింపగా, ప్రతిపక్ష రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జేడీ) ఒక అభ్యర్థిని పోటీలో నిలిపింది. దాదాపుగా వీరందరూ గెలుపు లాంఛనమే. ఎటువంటి పోటీ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం

జాతీయ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, లేదంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. గురువారం పుణెలో శాంతియుత నిరసన చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం లఖ్‌నవూ, అమృత్‌సర్, జైపుర్, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టంచేశారు. అయితే, వచ్చే శనివారం నాటికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోతే జూన్ 20నుంచి దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తామని అభిజీత్ తెలిపారు.

### యువత భారీ సంఖ్యలో తరలిరావాలి!

ఈ ఆందోళనకు దేశం నలుమూలల నుంచి విద్యార్థులు, యువత భారీ సంఖ్యలో తరలిరావాలని అభిజీత్ పిలుపునిచ్చారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పత్రాన్ని తీసుకునేంతవరకు ఎవరూ కూడా ఢిల్లీ నుంచి వెనక్కి తిరిగే ప్రసక్తే లేదని, తాను స్వయంగా ఈ ఆందోళనను ముందుండి నడిపిస్తానని ప్రకటించారు. పరీక్ష నిర్వహణలో జరుగుతున్న లోపాలపై యువత ఎంతమాత్రం నిశ్శబ్దంగా ఉండేందుకు సిద్ధంగా లేరని ఆయన స్పష్టం చేశారు. నీట్ పరీక్ష వాయిదా పడటంతో విద్యార్థులు మనస్తాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇది బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్‌తో పాటు సీబీఎస్?ఈలో జరుగుతున్న అక్రమాల వల్ల దేశవ్యాప్తంగా కోటి మందికి పైగా విద్యార్థులు నష్టపోయారని, ఈ పరిస్థితికి బాధ్యత వహించేందుకు కేంద్రంలో ఎవరూ ముందుకు రావడం లేదని మండిపడ్డారు.

### పుణె నిరసన కార్యక్రమంలో సోనమ్ వాంగ్‌చుక్

భవిష్యత్తులో వైద్యులుగా మారి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన విద్యార్థులే ఈ విద్యా వ్యవస్థ వల్ల ప్రాణాలను కోల్పోతున్నారని అభిజీత్ దిప్కే దుయ్యబట్టారు. భారత విద్యా వ్యవస్థ విశ్వసనీయతను కాపాడటానికి, వ్యవస్థాగత వైఫల్యాల మూల్యాన్ని ఏ విద్యార్థీ చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా చూడటానికి చేపట్టిన ఉద్యమంగా దీన్ని అభివర్ణించారు. అయితే, గురువారం పుణెలో జరిగే నిరసన కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ పాల్గొంటారని దీప్కే తెలిపారు. గత శనివారం జంతర్? మంతర్? వద్ జరిగిన నిరసనల్లోనూ సోనమ్? పాల్గొన్నారు. అంతేకాదు, ఆ నిరసనల్లో భాగంగా అభిజీత్‌ను కానీ, సీజేపీ సభ్యులను కానీ పోలీసులు అరెస్టు చేస్తే, 42 రోజుల పాటు నిరాహార దీక్ష చేపడతానని ఆయన హెచ్చరించారు.

### జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ధర్నా

ఇదిలా ఉండగా, నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఓఎస్ఎం వ్యవస్థలో అవకతవకల నేపథ్యంలో గత శనివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్? జనతా పార్టీ ధర్నా నిర్వహించింది. అభిజీత్? పిలుపుమేరకు వేలాదిమంది యువత నిరసన వేదిక వద్దకు తరలివచ్చి, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలో దాదాపు 7,000 మంది పాల్గొన్నారని అభిజీత్? దీప్కే ఇటీవల పేర్కొన్నారు. ప్రధాన్‌తో రాజీనామా చేయించాల్సిన బాధ్యతను ప్రధాని తీసుకోవాలన్నారు. దేశంలో ఎన్నికలు గత దశాబ్దకాలంగా హిందూ-ముస్లిం ఎజెండాగా ఉన్నాయని, ఈ ధోరణికి స్వస్తి పలికి, నిరుద్యోగాన్ని ప్రధాన సమస్యగా పరిగణించాలని ఆయన స్పష్టం చేశారు. పొరుగు దేశాల్లో జరిగిన ఉద్యమాలతో 'కాక్రోచ్' ఉద్యమాన్ని పోలుస్తున్నారని, తమ ఉద్యమం కేవలం 'జెన్ జీ'ల కోసమే ప్రత్యేకమని దీప్కే పేర్కొన్నారు.

## భగ్గుమంటున్న పీఓకే, ప్రగతి పథంలో కశ్మీర్

భారత్, పాకిస్థాన్‌లను విడదీసే నియంత్రణ రేఖ ఇరువైపుల పరస్పర భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఆందోళనలు, హింసాత్మక అల్లర్లతో అట్టుడుకుతుంటే భారత్‌లోని జమ్ముకశ్మీర్ మాత్రం ప్రగతి పథంలో దూసుకెళుతోంది. ాాఖలో ప్రజలపై సైన్యం దమనకాండలో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన రోజే కశ్మీర్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా అత్యంత సంక్లిష్టమైన టన్నెల్ నిర్మాణంలో కీలక పురోగతి నమోదైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో నిరసనలను అణిచివేసేందుకు పాకిస్థాన్ భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ాాఖలోని రావలాకోట్, ముజఫరాబాద్, మీర్పూర్ వంటి పట్టణాలు అశాంతి, అరెస్టులు, హత్యలతో అట్టుడుకుతున్నాయి. ఈ ప్రాంతంలో పాక్ ప్రభుత్వ ఆధిపత్యాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సరిగ్గా అదే సమయంలో అక్కడికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న భారత జమ్ముకశ్మీర్‌లో 'జోజిలా టన్నెల్' నిర్మాణంలో కీలక ఘట్టం పూర్తికావడంతో ఇంజినీర్లు సంబరాలు చేసుకున్నారు. హిమాలయ లోతుల్లో వ్యూహాత్మక జోజిలా టన్నెల్ 'బ్రేక్‌త్రూ'ను మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. పూర్తయిన తర్వాత ఆసియాలోనే అత్యంత పొడవైన ద్విముఖ సొరంగంగా ఇది రికార్డు సృష్టించనుంది. జమ్ముకశ్మీర్‌ను లద్దాఖ్‌తో అనుసంధానించే ఈ సొరంగం అన్ని కాలాల్లోనూ ప్రయాణానికి అనుకూలంగా ఉంటుంది. ఇలా నియంత్రణ రేఖకి ఇరువైపులా ఉన్న కశ్మీర్‌లో పరస్పర భిన్నమైన పరిస్థితులకు ఈ రెండు ఘటనలే సజీవ సాక్ష్యం. 1947లో పాకిస్థాన్ దుశ్చర్యల కారణంగా విడిపోయిన ఈ రెండు ప్రాంతాల ప్రస్తుత వాస్తవ పరిస్థితులను ఈ ఘటనలు కళ్లకు కడుతున్నాయి. జమ్ముకశ్మీర్, లద్దాఖ్, గిల్గిత్-బాల్టిస్థాన్, షక్స్‌గామ్ లోయలు భారత్‌లో అంతర్భాగం కాగా 1947 నుంచి పాకిస్థాన్ కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకుని దురాగతాలకు పాల్పడుతోంది. పాలనలో పాక్ సైన్యం ఆధిపత్యం, నిత్యావసరాల ధరల పెరుగుదల, విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ పీవోకే ప్రజలు చాలా ఏళ్లుగా నిరసనలు తెలుపుతూనే ఉన్నారు. ప్రస్తుత ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న జేఏఏసీ కూడా ఆర్థిక కష్టాలకు వ్యతిరేకంగానే ఉద్భవించింది. పిండి, కరెంటు సబ్సిడీ ఇవ్వాలని, రాజకీయ సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ 2024, 2025లో తీవ్ర ఆందోళనలు జరిగాయి. వీటిని పాక్ భద్రతా బలగాలు టియర్ గ్యాస్, తూటాలతో దారుణంగా అణిచివేశాయి. అనేకమంది ప్రాణాలు బలి తీసుకున్నాయి. ఈ నిరసనల్లో పాక్ నుంచి తమకు స్వాతంత్ర్యం కావాలంటూ స్థానికులు నినాదాలు చేశారు. పీఓకేలోని వనరులను దోచుకుంటూ, పాక్ అవలంబిస్తున్న అణచివేత విధానాల ఫలితమే ఈ అశాంతి, హింస అని భారత్ స్పష్టం చేసింది. మరోవైపు గడిచిన దశాబ్ద కాలంగా జమ్ముకశ్మీర్ ప్రగతి ప్రథంలో పరుగులు పెడుతోంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన భారీగా పెరిగింది. పెద్దఎత్తున జాతీయ రహదారులు, సొరంగాలు, రైల్వేలు, విద్యుత్ ప్రాజెక్టులు, పర్యాటక మౌలిక సదుపాయాలపై కేంద్రం భారీగా పెట్టుబడులు పెడుతోంది. 2021కి ముందు కేవలం 450 కోట్లుగా ఉన్న వార్షిక పెట్టుబడులు 2025-26 నాటికి 5వేల 824 కోట్లకు చేరాయి. లక్షా 60వేల కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయి. 2020లో ఇక్కడ 69 స్టార్టప్‌లు మాత్రమే ఉండగా, ప్రభుత్వ ప్రత్యేక విధానాలు, ఇంక్యుబేటర్లు, సీడ్-ఫండింగ్ మద్దతుతో 2025-26 నాటికి ఆ సంఖ్య 13వందలు దాటింది.

జెడ్-మోర్ టన్నెల్, చీనాబ్ రైల్వే బ్రిడ్జి, కొత్త హైవేలు ఇక్కడి ప్రగతికి నిదర్శనాలు. మంచు కొండలు, పచ్చని లోయల నుంచి. వందేభారత్ రైళ్లు పరుగులు తీయడం కొన్నేళ్ల క్రితం ఊహకు కూడా అందని దృశ్యం ఇప్పుడు కనిపిస్తోంది. కశ్మీర్‌లో కనిపిస్తున్న ఈ స్పష్టమైన అభివృద్ధి పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అందుకే పహల్గామ్ లాంటి దాడుల ద్వారా అశాంతిని సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని భద్రతా విశ్లేషకులు చెబుతున్నారు.

## కాంగ్రెస్‌లో తృణమూల్ కాంగ్రెస్ విలీనంపై చర్చలు!?

తృణమూల్ కాంగ్రెస్? పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నారని వస్తున్న వార్తలను మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ వర్గాలు బుధవారం ఖండించాయి. తమకు అలాంటి ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశాయి. మంగళవారం టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మధ్య భేటీ జరిగింది. అంతకు ముందు రోజు ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో వీరిద్దరూ ఆలింగనం చేసుకున్న ఒక ఫొటోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. అయితే ఆ ఇరువురు మహిళా నేతల సమావేశానికి సంబంధించిన వివరాలను మాత్రం ఇరుపార్టీలు అధికారికంగా వెల్లడించలేదు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్?లో టీఎంసీ విలీనంపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే కాంగ్రెస్?లో తృణమూల్ కాంగ్రెస్? విలీనం కానుందనే ప్రచారాన్ని ఒక సీనియర్? టీఎంసీ నేత తోసిపుచ్చారు. వీటిని ఆధార రహితమైన వార్తలుగా అభివర్ణించారు. "విలీనం గురించి మాకు ఎలాంటి సమాచారం లేదు. దీనిపై వస్తున్న వార్తలు అన్నీ అవాస్తవాలు" అని తేల్చిచెప్పారు. అటు కాంగ్రెస్ పార్టీ సైతం ఈ ప్రచారాన్ని ఖండించింది.

# ఇదే 'ఫ్యూచర్'

-మొదటిపేజీ తరువాయి

శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఎఫ్‌సీడీఏ విజన్ ఇన్ యాక్షన్ ప్లాన్ పోర్టల్, లోగోను ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

**ఇదే ఉత్సాహంతో ముందుకెళ్లాలి..**

'150 రోజుల్లో ఎఫ్‌సీడీఏ భవనాన్ని పూర్తి చేసుకున్నాం. ఇది మా పనితనం. మా అధికారుల వేగవంతమైన ప్రణాళిక. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్లాలి. అభివృద్ధి పథం వైపు నడవాలి. స్థానికుల అభ్యర్థన మేరకు కొన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపాం. భవిష్యత్తులో ఈ నగరం మరింత రాణిస్తుంది. అడ్డుపడ్డోళ్లను అడ్డంగా తొక్కుకుంటూ ముందుకు వెళ్తాం. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహితనగరంగా రాణిస్తుంది

**చిన్న వర్షానికే వరదలు**

నగరంలోని వీధులను తరచూ ముంచెత్తుతున్న వరదలకు, ట్రాఫిక్ అంతరాయానికి నాటి పాలకుల పాపమే కారణం. నగరంలో పెద్ద వర్షం పడలేదు. చిన్నపాటి వర్షానికే వరద ఏరులై పారింది. ట్రాఫిక్ స్తంభించింది. రెండు కిలోమీటర్ల ప్రయాణానికి రెండు గంటలు పట్టింది. పదేళ్లలో అభివృద్ధి చేశాం. వంద కోట్లకు ఎకరం అమ్మామని చెప్పడం కాదు. నిన్నటి ట్రాపిక్ సమస్యకు కారణం ఎవరో చెప్పాలి.

**కబ్జాలపై మరింత కఠినంగా..**

గత ప్రభుత్వంలోని దుర్మార్గులు చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూములను కబ్జా చేశారు. చెరువులను చెరబట్టి, అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్లే చెరువులు, కుంటలోల్ ఉండాల్సిన వరద నీరు రోడ్లపైకి వస్తోంది. గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్‌కు కారణమవుతోంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోనే ఆక్రమణలు తొలగించి, చెరువులు, కుంటలను పునరుద్ధరిస్తున్నాం. వాటి చుట్టూ పార్కులు, మార్కెట్లు తీసుకొచ్చి లేక్ ఎకానామీ సృష్టించబోతున్నాం. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూముల కబ్జాలపై మరింత కఠినంగా వ్యవహరించబోతున్నాం. కబ్జాలకు పాల్పడిన వాళ్లను వదలం. వారి వెనుక ఉన్నవాళ్ల తోకలు కట్ చేయడానికి కూడా వెనకాడం.

**అదేమైనా మీ తాత జాగీరా?**

బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి 15 ఎకరాలు కబ్జా చేశాడు. దీన్ని కేసీఆర్ ఆయనకు రాసిచ్చాడు. అదేమైనా మీ తాతా జాగీరా? ఆడబిడ్డలు ఆడుకునే బతుకమ్మ కుంటను దుర్మార్గులు చెరబడితే నిర్దాక్షిణ్యంగా ఆక్రమణలను తొలగించాం. కుంటకు మళ్లీ జీవం పోశాం. గండిపేట, హిమాయత్‌సాగర్ ఆక్రమణలను తొలగించే పని చేస్తున్నాం. ఇవన్నీ మా కోసం కాదు.. భవిష్యత్తు తరాల కోసమే..' అని సీఎం చెప్పారు.

**తెలంగాణ ముఖ చిత్రమే మారింది**

'హైదరాబాద్‌కు గొప్ప చరిత్ర ఉంది. ఆనాటి కులీకుతుబ్‌షాలు, నిజాం నవాబులు హైదరాబాద్ నగరాన్ని విస్తరింపజేశారు. ప్రపంచ పటంలో హైదరాబాద్‌కు ఒక మంచి గుర్తింపు వచ్చింది. చార్మినార్ నుంచి గుల్జార్‌హౌస్ వరకు, మొజాంజాహీ మార్కెట్ నుంచి ఖబూతర్‌ఖానా వరకు విస్తరించకపోతే చరిత్రలో గుర్తింపు వచ్చేదా? 200 ఏళ్ల క్రితం సికింద్రాబాద్ విస్తరణతో జంటనగరాలుగా వెలుగొందుతున్నాయి. సైబరాబాద్ సాంకేతిక విప్లవం. 60 శాతం ఆదాయం అందిస్తుంది. ఇక్కడ ఎకరం రూ.200 కోట్లు పలుకుతోంది. తెలంగాణ ముఖ చిత్రమే మారింది. బంగారం కంటే రంగారెడ్డి జిల్లా భూముల విలువ అధికం.




**కుట్రలు, కుతంత్రాలు చేసినవాళ్లూ ఉన్నారు..**

1908లో నగరాన్ని వరదలు ముంచెత్తి వేలాది మంది చనిపోతే నిజాం చలించారు. మూసీ, ఈసీలు ఉప్పెనై కమ్మేయకుండా జంట జలాశయాలు నిర్మించారు. ఆనాడు సైబరాబాద్, హైటెక్‌సిటీ అంటే నవ్వినోళ్లు ఉన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అడ్డుకున్నారు. అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వద్దే వద్దు అన్నోళ్లూ ఉన్నారు. ఈ నగరం అభివృద్ధి చెందకూడదని కుట్రలు, కుతంత్రాలు చేశారు. కానీ ఆనాటి ముఖ్యమంత్రులు హైటెక్ సిటీ, ఎయిర్‌పోర్ట్, ఓఆర్ఆర్, జీనోమ్ వ్యాలీ, ఐటీ సంస్థలు, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలను తీసుకురాకపోతే.. పది లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేవా?..' అని రేవంత్ ప్రశ్నించారు.

**వచ్చేసారి ప్రతిపక్ష హోదాకూడా రాదు..**

'ఆనాడు రామాయణంలో రావణాసురుడు ఉన్నట్లు.. నగర అభివృద్ధిలో రావణాసురులు, మారీచులు, సుబాహుడు, శుక్రాచార్యుడు ఉన్నారు. శుక్రాచార్యుడు ఫాంహౌస్‌లో పండిండు. మారీచుడు, సుబాహులను మనపై వదిలాడు. పెద్ద రాక్షసుడు, పిల్ల రాక్షసుడు కలిసి ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటామంటున్నారు. అమెరికా వెళ్లి ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. కానీ మీకు గతమే ఉంది. భవిష్యత్తు లేదు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు..' అని సీఎం ఎద్దేవా చేశారు.

**విషం చిమ్ముతున్న బీఆర్ఎస్: భట్టి**

ఆనాటి ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో ఈ ప్రాంతాన్ని కలుషితం చేయాలని చూసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేసి, గ్రీన్ ఫ్యూచర్ సిటీని తీసుకొచ్చిందని అన్నారు. కానీ ఓటమితో నిరాశా నిస్పృహలతో ఉన్న బీఆర్ఎస్ విషం చిమ్ముతోందని విమర్శించారు. కొన్ని గ్రామాలను ఎఫ్‌సీడీఏలో విలీనం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

**హైటెక్ సిటీకి దీటుగా..: శ్రీధర్‌బాబు**

హైటెక్ సిటీకి దీటుగా కొత్త నగరాన్ని నిర్మించాలనే ఆలోచనతో రెండున్నరేళ్లుగా అహరి?నశలు శ్రమిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఈ ప్రాంతవాసుల జీవనశైలిలో మార్పులు రాబోతున్నాయని, కాలుష్యం లేని పరిశ్రమలు వస్తాయని చెప్పారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక తదితరులు మాట్లాడారు.


**కొత్త శక్తిని నింపుకోవడానికి కలిసి రండి**
**-- 'ఎక్స్'లో సీఎం రేవంత్‌రెడ్డి**

'భారత్ ఫ్యూచర్ సిటీ ఇప్పుడు ఒక నిజం. మనం విదేశాలకు వెళ్లి గొప్ప నగరాలను చూసినప్పుడల్లా.. ఇంతటి ఆధునిక, ప్రణాళికాబద్ధమైన, అద్భుతంగా నిర్వహించే నగరం మన దేశంలో కూడా ఉంటే ఎంత బాగుంటుందో అని అనుకున్నాం. భారతీయులందరి సామూహిక కోరికకు సమాధానమే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ. దీని కార్యాలయ భవనాన్ని ఆరు నెలల్లోనే ప్రారంభించుకున్నాం. రాష్ట్ర అభివృద్ధిలో దీని ప్రాముఖ్యత కారణంగా ఈ రోజు ఎప్పటికీ గుర్తుండిపోతుంది..' అని సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీని భూగోళంపైనే అత్యంత గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దే వరకు శ్రమించేలా కొత్త శక్తిని నింపుకోవడానికి నాతో కలిసి రండి..' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# ప్రైవేటు స్కూళ్ల అడ్డగోలు దోపిడీకి అడ్డుకట్ట ఎలా?

-మొదటిపేజీ తరువాయి

రూ.40 వేలు, ఎనిమిదో తరగతికి రూ.72 వేలు ఫీజు చెల్లించాలని యాజమాన్యం తెలపడంతో అవాక్కయ్యారు.




**నియంత్రణ కరువు**

ప్రైవేట్ స్కూల్‌ల్లో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో కొన్ని యాజమాన్యాలు అధికంగా నిర్ణయించారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విధంగా వసూలు చేయాలి. గతంలో ప్రాథమిక తరగతులకు రూ.9వేలు, ఉన్నత తరగతులకు రూ.13 వేలకు సర్కారు నిర్ణయించగా ఆయా యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీంతో సదరు ఉత్తర్వులు నిలిపివేశారు. అప్పటినుంచి పాఠశాల యాజమాన్యాలే ఫీజులు నిర్ణయించుకునే వెలుసుబాటు కల్పించింది. ఫీజుల క్రమబద్ధీకరణకు కమిటీ లేకపోవడంతోనే ఈ సమస్యకు కారణమైంది.

"అధిక ఫీజుల వసూళ్లకు సంబంధించి మాకెలాంటి ఫిర్యాదు రాలేదు. ఫీజుల నిర్ణయం ఆయా పాఠశాలల యాజమాన్యాలదే. సౌకర్యాలకు సంబంధించి నిబంధనలు అతిక్రమిస్తే ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం"

**అన్నింటికీ చెల్లించాల్సిందే!**

5వ తరగతి నుంచి 7 తరగతి వరకు రూ.35 వేల నుంచి రూ.70 వేల వరకు ఫీజులున్నాయి. 8వ తరగతి నుంచి 10వ తరగతికి రూ.లక్ష పైనే ఉంది. మరి ఇంత ఫీజులు ఎందుకని తల్లిదండ్రులు ప్రశ్నిస్తే పిల్లలకు ఐఐటీ ఫౌండేషన్? కోర్సు బోధిస్తున్నామని ఏదో మాటలు చెబుతున్నారు. మరోవైపు పాఠశాల యూనిఫాం, టై, బూట్లు, బెల్ట్? ఇలా అన్నింటికీ ప్రత్యేక ధరలు నిర్ణయించి తమవద్దే కొనుగోలు చేయాలని యాజమాన్యాలు నిబంధన విధించాయి. కానీ దీనివల్ల తల్లిదండ్రులకు అదనపు భారం అవుతోంది.

**పుస్తకాల కొనుగోలుకు రూ.3-8 వేల వరకు**

ప్రైవేటు ఉద్యోగుల వేతనాలు, ఉపాధి శ్రామికులు, రోజువారీ కూలీల వేతనాలు ప్రతి ఏడాది పెరిగే పరిస్థితి ఉండదు. అయితే పిల్లల చదువులకు వచ్చేసరికి ప్రతి ఏటా స్కూల్? ఫీజులకు, పుస్తకాలకు వెచ్చించే ఫీజు చెల్లింపులు పెరుగుతుంది. కేవలం నర్సరీ చదువుకు పాఠశాల పరిస్థితిని అనుసరించి రూ.15వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇవన్నీ చూస్తుంటే చదువులు ఎంత ఖరీదుగా ఉన్నాయనే విషయం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కేవలం పుస్తకాలు కొనుగోలు చేసేందుకే రూ.3 నుంచి రూ.8 వేల వరకు పాఠశాల యాజమాన్యాలు వసూలు చేస్తున్నారు.

**యాజమాన్యాల కాసుల వర్షం**

కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో 1000 నుంచి 2000 మంది వరకు విద్యార్థులు ఆయా తరగతుల్లో చదువుతున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైతే ఆ యాజమాన్యాలకు కాసుల వర్షం కురుస్తోంది. ఉదాహరణకు ఆ పాఠశాలలో 2000 మంది విద్యార్థులు ఉన్నారనుకుంటే సుమారుగా ఒక్కో విద్యార్థిని రూ.5 వేలు చొప్పున అనుకున్న కేవలం పుస్తకాల మీదే రూ.కోటికి పైగా వ్యాపారం జరుగుతోంది. దీనిలో సుమారు 40 శాతం వారికి లాభం ఉండనుంది.

## నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు

తనను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారన్న జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?? ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని హితవు పలికారు. ఉత్తరాది, దక్షిణాది అనే భావనలు పెరిగితే దేశానికి ప్రమాదకరమని తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదు!**

ఎక్కడైనా సమస్యలుంటే వాటిపై మాట్లాడవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని, విభజన వాదం దేశానికి మంచిది కాదని సూచించారు. ఇలా అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుందన్నారు. 570కు పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉందని అన్నారు.

**ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదు**

యువకుడిగా ఉన్నప్పుడు నక్సలైట్‌గా మారాలని అనుకున్నానని, తన అన్నయ్య చిరంజీవి నిర్మాణాత్మకమైన మార్గం వైపు తనని నడిపించారని గుర్తు చేసుకున్నారు. రాజకీయాలు మారాలని దేశంలోని యువత కోరుకుంటోందని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోందని తెలిపారు. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలని, ప్రస్తుత యువతకు స్పష్టమైన, ఆచరణాత్మక ఫలితాలు కావాలని వివరించారు.

**అందుకే జాగీర్ అనే పదం వాడాను**

తెలంగాణలో పోటీ చేయాలని తమ పార్టీ నేతలు కోరారని జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నానని పవన్ ఆకాంక్షించారు. తానెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దేశం నాది, ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడానని పవన్? కల్యాణ్ వివరణ ఇచ్చారు. తెలంగాణల తరహాలోనే తమిళనాడు, కర్ణాటకలోనూ చాలామంది తెలుగువాళ్లు ఉన్నారన్నారు.

రాష్ట్ర విభజనకు తానెప్పుడూ వ్యతిరేకం కాదని, చేసిన తీరుని మాత్రమే వ్యతిరేకించానని తెలిపారు. రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీ సరిగా వ్యవహరించలేదని పవన్ ఆరోపించారు. తెలంగాణలో కొందరు వ్యక్తులు కావాలనే తనపై వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో తాను దశాబ్దాలుగా నివసిస్తున్నాని తెలిపారు. ఈ దేశంలో ఎవరు, ఎక్కడైనా ఉండవచ్చు, ప్రచారం చేయవచ్చని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్

**జయశంకర్ భూపాలపల్లి:** కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజ్‌ను సందర్శించారు. బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలలో భాగంగా బోర్ హోల్స్ పనులను పరిశీలించారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలోనే రాష్ట్ర రైతాంగానికి సాగు తాగునీరు అందించడానికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టామని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో 30 శాతం పనులు పూర్తి చేశామన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తూ నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాశారని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వానికి పేరు రావద్దని.. కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు తెరపైకి తీసుకువచ్చారన్నారు. చేవెళ్ల నుండి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్పు చేసి తెలంగాణకు తీరని ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటివరకు లక్ష 45 వేల కోట్లు ఖర్చు. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఒక్క చుక్క నీరు కూడా ఉపయోగంలోకి రాలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాజెక్టు లోపభూయిష్టంగా ఉందని నిపుణులు నివేదిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, ఇతర సంస్థల చేత బ్యారేజ్ కొంగుబాటుపై దర్యాప్తు జరిపించడం జరిగిందన్నారు. ఆఫ్రి సంస్థ ఆధ్వర్యంలో రీ డిజైన్ పనులు కొనసాగుతున్నాయన్నారు. జూలై మొదటి వారంలోపు పరీక్షలు పూర్తి చేస్తామని తెలిపారు.

**సిద్ధాపూర్ రిజర్వాయర్‌కు మరో రూ.200 కోట్లు: మంత్రి ఉత్తమ్**

కాంగ్రెస్ పాలనలో నిర్మించిన అన్ని ప్రాజెక్టులు గట్టిగా నిలబడ్డాయని, బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం వాళ్ల హయాంలోనే కూలిపోయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల పరిస్థితి ఏమైందో అందరూ గమనించాలన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన.. జాకోరా, చందూర్ ఎత్తిపోతలను ప్రారంభించారు. సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను పరిశీలించారు. అనంతరం స్థానికంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. సవరించిన అంచనాల మేరకు సిద్ధాపూర్ రిజర్వాయర్‌కు మరో రూ.200 కోట్లు మంజూరు చేస్తామన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపడతామని తెలిపారు. కాలువలను సౌర విద్యుత్ ఉత్పత్తికి వినియోగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీని మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బ్యారేజీల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజీ మార్పుతోనే పెద్ద తప్పు జరిగిందన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులు, సంస్థల సహకారంతో 2027 జులై వరకు పునరుద్ధారణ పూర్తి చేస్తామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఒక చుక్క నీరు వినియోగం చేయకుండా రికార్డు స్థాయిలో 2.95 లక్షల మెట్రిక్ టన్నులు ధ్యానం కొనుగోలు చేపట్టామన్నారు.

## నకిలీ నంబర్ ప్లేట్ వాడితే జైలుకే



నకిలీ నంబర్ ప్లేట్‌ను వాడటం చట్టవిరుద్ధం. ఇది అందరికి తెలిసిన విషయమే అయినా కొందరు చలాన్ల నుంచి తప్పించుకునేందుకు, నేరాలు చేసినప్పుడు పోలీసులను తప్పుదారి పట్టించేందుకు తన వెహికల్ నెంబర్ మారుస్తుంటారు. గతంలో ఇలా చేస్తే జరిమానా విధించిన పోలీసులు ఇప్పుడు కఠిన చర్యలకు దిగారు. బండికి నకిలీ నెంబర్ ప్లేట్ ఉంటే జైలుకు పోక తప్పదని హెచ్చరిస్తున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లాలో నకిలీ నంబర్ ప్లేట్?ను ఉపయోగించి పోలీసులను ఓ యువకుడు తప్పుదోవ పట్టించాడు. గుర్తించిన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, సంగారెడ్డి టౌన్ పోలీసులు సంయుక్తంగా అతడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

అసలు యజమానిపై చలాన్లు

నిందితుడు ఈ నకిలీ నంబర్ ప్లేట్‌ను ఉపయోగించి పలుమార్లు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడ్డాడు. అయితే ఆ నంబర్ ప్లేట్‌ను కలిగి ఉన్న అసలు వాహన యజమాని హైదరాబాద్ నివాసి ఆసిఫ్ ఖాన్. నిందితుడి చర్య వల్ల ఆసిఫ్ ఖాన్ పేరున ట్రాఫిక్ చలాన్లు జనరేట్ అయ్యాయి. దీనిపై ఆసిఫ్ ఖాన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు : విచారించిన పోలీసులు నకిలీ నెంబర్ ప్లేట్?తో తిరుగుతున్న అరుణ్?ను అరెస్ట్ చేశారు. సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో 224/2026 నెంబర్?తో ఎఫ్?ఐఆర్? నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్) లోని సెక్షన్318(4) అలాగే మోటార్ వాహనాల చట్టంలోని సెక్షన్? 192 కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు.

ప్రజలకు హెచ్చరికలు : వాహనాలకు నకిలీ, ఒకే రకమైన పోలికలు ఉన్న లేదా మార్పులు చేసి నంబర్ ప్లేట్లను ఉపయోగించరాదని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), మోటార్ వాహనాల చట్టం ప్రకారం అత్యంత తీవ్రమైన శిక్షార్హమైన నేరమని చెబుతున్నారు. ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎవరైనా మీ బండి నెంబర్ వాడితే ఏం చేయాలి

ఇలాంటి వాహనాల కదలికలను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం సీసీటీవీ సర్వైలెన్స్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలతో కూడిన అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలను కలిగి ఉంది. ఎవరైనా తమ వాహన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను దుర్వినియోగం చేస్తున్నట్లు అనుమానం వస్తే, పౌరులు వెంటనే క్రింది మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

# ప్రధాని మోడీ పాలన పన్నెండు ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ప్రత్యేక పూజలు..





పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్10(సూర్యరేఖ):** పన్నెండు సంవత్సరాల మోదీ ప్రభుత్వం చేసిన ఎన్నో కార్యక్రమాలు దేశ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేశాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రధాని మోడీ సారధ్యాన్ని దేశ ప్రజలు ఇప్పటికీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. 12 ఏళ్ల విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా కాటేదాన్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్ ఆధ్వర్యంలో ప్రగతికాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రధాని నరేంద్రమోదీ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో సంపూర్ణఆరోగ్యంతో కలకాలం నిండు నూరేళ్లు జీవితాంతం ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజ,హారతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాతృభూమి సేవలో నిత్యం అంకితభావంతో పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, నిరంతర శక్తి ప్రసాదించాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.మోదీ 12 ఏళ్ల పాలన భారతదేశ ప్రగతికి,140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు ,ప్రపంచ వేదికపై త్రివర్ణ పతాక గౌరవం మరింత ఎత్తుకు ఎదిగిన మహోన్నత ప్రయాణానికి గర్వకారణమైన సాక్ష్యంగా నిలిచిందని మోదీ సుదీర్ఘ ప్రజాసేవ విజయవంతంగా కొనసాగాలని,మోదీ నాయకత్వం బలమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన,వికసిత భారత్ నిర్మాణానికి నిరంతరం స్ఫూర్తినిస్తోంది వారి పాలనలో వారి సేవలో ఎల్లప్పుడూ ఉండా లని నాయకులు,కార్యకర్తలు కలిసి విశ్వేశ్వరుడికి అభిషేకం చేసి మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ప్రతి భారతీయుడి ఆశయాలను సాకారం చేసే దిశగా నిరంతరం కృషి చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు.మోదీ దేశ ప్రధానిగా 4,399 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్నారని, ప్రజలచే నేరుగా ఎన్నుకోబడి అత్యధిక కాలం ప్రధాన మంత్రి బాధ్యతలు నిర్వహించిన భారత నాయకుడిగా చరిత్ర సృష్టించారు.ఈ ప్రయాణం కేవలం పదవీకాల రికార్డు మాత్రమే కాదు. ఇది 140 కోట్ల భారతీయుల విశ్వాసానికి,సుపరిపాలన స్ఫూర్తికి, వికసిత భారత్ నిర్మాణం పట్ల ఉన్న అచంచలమైన నిబద్ధతకు ప్రతీక అని రామచందర్ రావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్,సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి,రావుల భాస్కర్,సంతు గౌడ్,నవారు మురళీధర్ రెడ్డి,బబ్లూ,సీహెచ్. వెంకట రమణ,కొవ్వకుల బాబు,పృధ్వీ రాజ్,ఎన్ను శంకర్ రెడ్డి,ఏ.శివ,గోపాల్ నాయక్,కుర్మయ్య, రాజు స్వామి,కిరణ్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ సభలతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి:

## కలెక్టర్ ప్రతిమా సింగ్..

## రోడ్డు ప్రమాద మరణాల నివారణకు అధికారులు సంకల్పంతో పనిచేయాలి..

## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమంతో ప్రజల్లో చైతన్యం..

## హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగంతోనే ప్రాణనష్టం తగ్గింపు ..

## అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్‌లి







**మాసాయిపేట,జూన్10(సూర్యరేఖ)** ప్రజాపాలన–ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం"అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత, పరిసరాల పరిశుభ్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు, విద్యార్థులు,పౌరులతో కలిసి రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించి అనంతరం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హాజరై ప్రారంభించారు.అనంతరం పౌరులతో కలిసి రోడ్డు భద్రత ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని పేర్కొన్నారు.గ్రామాల్లో పచ్చదనం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.తడి,పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహిస్తూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని,పైపులైన్ల మరమ్మతులు, నీటి ట్యాంకుల శుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.జిల్లా అభివృద్ధి, ప్రజల రక్షణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు, రవాణా,ఆర్టీసీ తదితర శాఖలు కలిసి రోడ్డు భద్రతపై చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాద బాధితులను ఆదుకునే వారిని "రహవీర్"లుగా గుర్తించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతి సంవత్సరం 7,500 మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. జిల్లాలో సగటున ఏటా 250 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగించడం,తప్పు మార్గంలో ప్రయాణించడం, మైనర్లతో వాహనాలు నడిపించడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు .హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వల్లే అధికంగా ప్రాణనష్టం సంభవిస్తోందని పేర్కొన్నారు. విద్యాసంస్థలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులను తరలించే బస్సులు, ఇతర వాహనాల ఫిట్‌నెస్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రత ప్రతిజ్ఞను కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, తూప్రాన్ ఆర్డీవో బావయ్య తదితరులు పాల్గొన్నారు. పోలీసు కళాబృందం పాటల ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించింది.ఈ కథనం జిల్లా పేజీ లేదా మండల వార్తల కోసం పత్రికా శైలిలో సిద్ధం చేయబడింది.

## సంపాదకీయం

# కృత్రిమ మాయలో మనిషి

'కృత్రిమ మేధ'గా మనం చెప్పుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) 'కపటి' అనే అర్థంలో నిజంగానే కృత్రిమంగా మారి ప్రపంచాన్ని భయపెడుతోంది. తెలుగులో 'నకిలీ తెలివి' లాంటి మాటల్ని వెతుక్కునే లోపలే అది నకిలీ విన్యాసాలలో చిత్రవిచిత్రమైన లోతులు చూస్తోంది. ఒక చేత్తో సానుకూలపు పూల బాణాలనూ, ఇంకోచేత్తో ప్రతికూలపు వాడిబాణాలనూ ప్రయోగిస్తూ జనాన్ని ఏకకాలంలో మోహపారవశ్యంలోనూ, భయవిభ్రమాల్లోనూ ముంచెత్తుతోంది. అనుకూల ఫలితాలపై ఆశపడుతూనే, ప్రతికూల ప్రభావాలనుంచి తప్పించుకునే మార్గాల వేటలో ప్రపంచం తలమునకలవుతోంది. భారత్, చైనా, రష్యా సహా పది దేశాలు సభ్యులుగా ఉన్న 'బ్రిక్స్' కూటమి కృత్రిమ మేధో వినియోగంలో, అభివృద్ధిలో, దానితో ముడిపడిన నైతిక సమస్యల నివారణలో, మేధో హక్కులూ, డేటా పరిరక్షణలో కలసి పనిచేసే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా, సాంస్కృతిక రంగంలో కృత్రిమ మేధో దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుపుతోంది; ఒక సమావేశానికి ప్రపంచ పురాతన నగరాలలో ఒకటైన వారణాసి వేదిక కాబోతోంది. కృత్రిమ మేధ ఏం చేస్తోందంటే, ఒక సాంకేతిక మహాద్భుతంగా మాయామేయ మాంత్రిక జగత్తును సృష్టిస్తూ పురాణ, ఇతిహాస, జానపద కథల కాలంలోకి తీసుకెడుతోంది. రామాయణంలో భర్త శాపానికి గురై అహల్య శిలగా మారిపోవడం, రాముని పాదాలు తాకగానే పూర్వరూపం తెచ్చుకోవడం గురించి చదివాం; 'జగదేకవీరుని కథ' సినిమాలో జలక్రీడలాడుతున్న దేవకన్యలను చూసిన పాపానికి వారి శాపానికి ఎరై కథానాయకుడు శిలగా మారిపోవడం, ఒక వృద్ధ మహిళ అతనికి శాపవిముక్తి కలిగించడం చూశాం. త్రిశంకుని స్వర్గానికి పంపించే ప్రయత్నంలో అతణ్ణి మధ్యలోనే స్తంభింపజేసి 'త్రిశంకు స్వర్గా'న్ని సృష్టించిన విశ్వామిత్రుని పునఃసృష్టి పాటవాన్ని కథల్లో దర్శించాం. రామాయణంలో ఇంద్రజిత్తు చేసే మబ్బుచాటు మాయావి యుద్ధాన్నీ, మహాభారతంలో సైంధవుని వధ సందర్భంలో కృష్ణుడు చక్రం అడ్డేసి కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టించడాన్నీ తిలకించాం. తన అర్ధాంగి పార్వతి అభ్యంగన స్నానానికి వెడుతూ నలుగుపిండి నుంచి సృష్టించి కాపలాపెట్టిన బాలుడు తనను అడ్డగించినందుకు శివుడు ఆగ్రహించి అతని శిరస్సును ఖండించడం; నిజం తెలిసి అతనికి ఏనుగు తలను అతికించి, బతికించడం గురించి విన్నాం. తలలు తీసి తలలు పెట్టడంతో సహా కృత్రిమ మేధ ఇలాంటి చిత్రవిచిత్ర సన్నివేశాలను అవలీలగా సృష్టించగలుగుతోంది. అవి కపటత్వపు అంచులు తాకుతూ ప్రసిద్ధ వ్యక్తుల శీలహననానికి పాల్పడుతూ వివాదాస్పదమవుతున్నాయి; నిజమో, అబద్ధమో తెలియని త్రిశంకు స్థితికి జనాన్ని నెడుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీనటులతో సహా ప్రముఖుల రూపాలనూ, గొంతులనూ వాడుకుంటూ అభ్యంతరకర సన్నివేశాలను సృష్టించడం, వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం చూస్తున్నాం. పూర్తి సాంకేతిక నైపుణ్యాలూ, సాంకేతికతను బాధ్యతాయుతంగా వాడుకోవాలనే స్పృహ లేనివారికి కూడా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడం వల్ల తలెత్తే ఇలాంటి వైపరీత్యాలతో కూడా పురాణ, ఇతిహాస కథలతో పోలిక కుదరడం మరో వైచిత్రి. ఉదాహరణకు, మహాభారతంలోని అశ్వత్థామతో ముడిపడిన ఒక ఉదంతాన్నే చూస్తే, కురుక్షేత్ర యుద్ధాంతంలో అతను ఉపపాండవులను వధించి పారిపోయినప్పుడు అతణ్ణి పట్టుకోవడానికి భీముడు బయలుదేరివెడతాడు; అశ్వత్థామ క్రూరుడనీ, చపలచిత్తుడనీ; అతని దగ్గర 'బ్రహ్మశిరోనామక'మనే దివ్యాస్త్రం ఉందనీ, దాని ప్రయోగమే తప్ప ఉపసంహారం అతనికి తెలియదనీ కృష్ణుడు అర్జునుడితో చెప్పి భీముని కాపాడుకోవడానికి తక్షణమే వెళ్ళాలంటాడు; ఊహించినట్టే అశ్వత్థామ దానిని ప్రయోగించడం, ప్రయోగోపసంహారాలు రెండూ తెలిసిన అర్జునుడు అదే అస్త్రంతో దానిని శాంతింపచేయబోవడం చూస్తాం. మనిషి–– తన మేధ సృష్టించిన కృత్రిమ మేధముందు తనే చిత్తవుతున్నాడు. మాంత్రికతనుంచి వాస్తవికతవైపు వెడుతున్న భ్రమలో ఉన్న మనిషిని కృత్రిమ మేధ తిరిగి మాంత్రికతవైపు మళ్ళిస్తూ పైచేయిని చాటుకుంటోంది. తను సృష్టించిన సాంకేతికత చేతిలో తనే ఓడి దిక్కులు చూసే పరిస్థితిని తెచ్చుకోవడం మనిషిని తొలినుంచి వెంటాడుతున్న శాపం.

# ఘనంగా కంటరెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు..






**నిజాంపేట,జూన్10(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో మండల బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 400మంది కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా కల్వకుంట సర్పంచ్ అందే కొండల్ రెడ్డి మాట్లాడుతూ...నిజాంపేట మండల వాస్తవ్యుడు కల్వకుంట గ్రామస్తుడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల ప్రజల ఉత్సాహంతో ఆయన అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని మెదక్ నియోజకవర్గానికి మరెన్నో సేవలందించాలని ఆ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నామన్నారు.రానున్న రోజుల్లో సబండ వర్గాలకు న్యాయం జరగాలంటే తిరుపతి రెడ్డి లాంటి నాయకుడు అవసరం అన్నారు. మరొకసారి మండల ప్రజల ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను అవరోదించాలని మండల ప్రజల పక్షాన మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు,యూత్ అధ్యక్షులు మౌవురం రాజు, సర్పంచ్ కనకరాజు, సంగుస్వామి, లచ్చపేట రాములుగౌడ్,గోపరి నర్సింలు,లక్ష్మీ నర్సింలు, రెడ్డి శెట్టి రవీందర్,నగేష్,వినయ్,భరణి గౌడ్, రాజు నాయక్, నారా గౌడ్, వెంకటేష్,నరేందర్ నాయక్, సుభాష్ నాయక్, దుర్గయ్య,ఎల్లం యాదవ్, తిరుమల్, కృష్ణగౌడ్,రాకేష్,తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిని కలిసిన బ్రహ్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు





**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం బ్రహ్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఈరోజు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి తమను పరిచయం చేసుకున్నారు.కాలనీ అభివృద్ధి,స్థానిక సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ తరఫున పరమేశ్వర్ రెడ్డికి పలు వినతులు తెలియజేశారు.దీనిపై స్పందించిన పరమేశ్వర్ రెడ్డి కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసుల సహకారంతో ముందుకు సాగాలని పరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాద శంకర్ గౌడ్,ప్రధానకార్యదర్శి సూది నరేందర్ రెడ్డి,కొత్తగా ఎన్నికైన కాలనీ సభ్యులు యాకూబ్ పాషా,రాజిరెడ్డి,అన్వర్ భాయ్,నాగ మల్లేష్,శ్రీనివాస్ గౌడ్, గురువయ్య,రవికాంత్,స్వామి,లక్ష్మణ్, సత్యనార్యకాంగ్రెస్ నాయకులు: వరాల విజయ్ రెడ్డి,కాప్రా సాయి,నెమలి అనిల్,బాల్‌రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ద్వారా ప్రమాదాలు,నేరాల నియంత్రణ

రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద






**మంచిర్యాల,జూన్10(సూర్యరేఖ)** సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రమాదాలు, నేరాలను నియం త్రించవచ్చని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం జిల్లాలోని భీమారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,డిసిపి ఎ.భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య,జైపూర్ ఏసిపి వెంకటే శ్వర్లు,అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...ఒక సిసి కెమెరా 100పోలీసులతో సమానంగా విషయా లను గ్రహిస్తుందని,ప్రతి అంశాన్ని భద్రపరు స్తుందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో, నేరాల నియంత్రణలో సి సి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ,హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవడమే కాకుండా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.భీమారంలో మాత్రమే కాకుండా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సిసి కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అంతకుముందు పోలీస్ స్టేషన్ ఆవరణలో గంజాయి,మత్తు పదార్థాల నియంత్రణ లో భాగంగా మొక్కలు నాటారు.మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని, మాద కద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుని యువత భవిష్యత్తును కాపాడేం దుకు అందరూ ముందుకు రావాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,డిసిపి ఎ.భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య,గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మిలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ. ..ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు,ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుం దని తెలిపారు.మహిళను ఇంటి పెద్దగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు అందించడంజరుగుతుందని ,మొదటి విడతలో చెన్నూర్ నియోజకవర్గానికి 3వేల 500ఇండ్లు కేటాయించడం జరిగిందని,2వ విడతలో 2వేల ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, అర్హులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి పెన్షన్లు అందించేందుకు కార్యచరణ రూపొందిం చడం జరుగుతుందని తెలిపారు.అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వివిధ వృత్తి విద్య కోర్సులలో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చెన్నూర్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో త్వరలో స్టేడియం,నర్సింగ్ కాలేజ్ మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహ నాలు నడపకూడదని,ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌర వించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరిం చాలని,పోలీసుశాఖ వారికి సహకరించాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై కార్యక్రమానికి హాజరైన ప్రజలచే ప్రతిజ్ఞ చేయిం చారు.జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములై పారిశుధ్య నిర్వహణకు సహకరిం చాలని తెలిపారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇం దిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు,సన్న బియ్యం,మహిళా సంఘాలకు ఆర్ టి సి బస్సులు అందించడంతో పాటు రైతుల సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం మండలానికి చెందిన 28మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు,తదితరులు తదిత రులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళా మృతి..



**నిజాంపేట,జూన్10(సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన విజయ(42) రామయంపేట ఎంపీడీవో ఆఫీస్ సమీపంలో గత వారం రోజుల క్రితం బిక్షాటన చేస్తూ తిరుగుతూ బుధవారం మరణించడం జరిగింది.ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం...నిజాంపేటకు చెందిన విజయ భర్త గత కొన్ని సంవత్సరాల క్రితం మరణించడంతో మతిస్థిమితం కోల్పోయి భిక్షాటన చేస్తూ ఉండేదన్నారు.పోలీసులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇరు వర్గాల మధ్య గొడవ పోలీసులకు ఫిర్యాదు..



**నిజాంపేట,జూన్10(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఖాసీంపూర్ గ్రామానికి చెందిన కుంట నర్సింలు,కుటుంబ సభ్యులపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దాడి చేయడంతో అతని కుమారులు మధు,సుశాంత్, భార్య పద్మ,లకు తీవ్ర గాయాలయ్యాయని అన్నారు.గత సర్పంచ్ ఎలక్షన్ ల నుండి మా ఆరు కుటుంబాలను వేరు చేస్తూ మాపై కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారని గ్రామంలో ఏ పండుగ అయిన మా కుటుంబాలకు సమాచారం అందించకుండా దూరం పెడుతున్నారని ఆరోపించారు .ఇంట్లో ఎవరు లేని సమయంలో మా కుటుంబ సభ్యులపై దారుణంగా దాడి చేయడం జరిగిందని మా కుటుంబ సభ్యులపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసామన్నారు.ఇట్టి విషయంపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించి మా కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

## బెల్లంపల్లిలో గుడుంబాపై పోలీసుల ఉక్కుపాదం.. 15 లీటర్ల గుడుంబా స్వాధీనం..



**బెల్లంపల్లి,జూన్10(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలంలోని లంబాడి తండాలో బుధవారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజలతో సమావేశమై శాంతిభద్రతలు,నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 15 లీటర్ల గుడుంబాతో పాటు పలు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ హనోక్ తెలిపారు.అదేవిధంగా గ్రామంలో సంచరిస్తున్న 20 ద్విచక్ర వాహనాలు, 2ఆటోలు, 2 ట్రాక్టర్ల పత్రాలను పరిశీలించి వాహనదారుల కు ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు చేశారు.వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు.ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న వ్యవసాయ విస్తరణ అధికారికి వీడ్కోలు సన్మానం..



**బెల్లంపల్లి,జూన్10(సూర్యరేఖ)** నెన్నెల్, మండల కేంద్రంలోని రైతు వేదికలో పనిచేసిన వ్యవసాయ విస్తరణ అధికారి రాంచందర్ బదిలీపై వాంకిడికి వెళు తున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం.డి. ఇబ్రహీం ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాంచందర్ రైతులకు అందించిన సేవలను, వ్యవసాయ సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను పలువురు ప్రశంసించారు.రైతులతో సన్నిహితంగా మెలుగుతూ వారి అవసరాలకు స్పందించిన అధికారిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిసరి సంతోష్, కార్యదర్శి సురేష్, భాస్కర్, శ్రీనివాస్, కృష్ణస్వామి, తాజ్, రాజు, వంశీ, స్వామి, కుమార్, కిట్టు, తిరుపతి, అశోక్, సాయిమూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ సభలతో సమస్యలకు పరిష్కారం..

గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరం..

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలి..

రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి..

నేతావత్,పర్కజాల తండా సర్పంచ్ బానోత్ కొండయ్య







**మరిపెడ,జూన్10(సూర్యరేఖ)**గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని సర్పంచ్ బానోత్ కొండయ్య అన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నేతావత్,పర్కజాల తండా గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కొండయ్య అధ్యక్షతన జరిగిన సభలో పంట మార్పిడి,మహిళల భద్రత మరియు స్త్రీసంక్షేమ కార్యక్రమం,వర్షాకాల సన్నద్ధతలో భాగంగా శానిటేషన్,సైడ్ డ్రైన్ ల పూడిక తీత,పొదల తొలగింపు,త్రాగు నీరు,జల సంరక్ష-మన సంరక్షణ,ఘన వ్యర్థాల నిర్వహణ,మొక్కల పెంపకం,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,రోడ్డు భద్రత (అరైవ్ అలైవ్) మరియు నో డ్రగ్స్,విపత్తు నిర్వహణ,తడి,పొడి వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొండయ్య మాట్లాడుతూ...గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు.రానున్న వర్షాకాలం నేపథ్యంలో వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత,పరిసరాల శుభ్రత పాటించాలన్నారు.తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త టాక్టర్ లో వేయాలని సూచించారు.రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని,ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,విత్తనాలను సాగు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలని ఆయన కోరారు.గ్రామ అభివృద్దే ధ్యేయంగా ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.సమస్యల పరిష్కారానికి గ్రామసభ చక్కని వేదిక అని పేర్కొన్నారు.గ్రామ సభలో ప్రస్తావించిన ప్రతి అంశాన్ని పరిశీలించి,దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,కార్యదర్శి,ప్రజాప్రతినిధులు,అంగన్వాడి టీచర్స్,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క ఓటరు తమ హక్కును పూర్తిగా కాపాడుకునేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి..

ప్రతి ఓటరు నమోదయ్యేలా చూడాలి..

ఎస్ఐఆర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..

బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలి..

ఈవీఎంల నమ్ముకున్న మోదీ..

కాంగ్రెస్ శ్రేణులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి..

ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్

**మరిపెడ,జూన్10(సూర్యరేఖ)** గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్క ఓటరు తమ హక్కును పూర్తిగా కాపాడుకునేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని,అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఓటు నమోదుపై అవగాహన కల్పించాలని ప్రభుత్వ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్ సూచించారు.బుధవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం,బిఎల్ఎ శిక్షణ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ హఫీజ్ ఖాన్,పిసిసి అబ్జర్వర్ డాక్టర్ పులి అనిల్,జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్,లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .ఎస్ఐఆర్ పట్ల అధికారులు,బూతు లెవల్ కార్యకర్తలు,బిఎల్ వోలు అప్రమత్తంగా ఉండాలని,ఓటర్లకు ఎస్ఐఆర్ పై పూర్తి అవగాహన కల్పించి ధ్రువీకరణ పత్రాలు సమర్పించేలా చూడాలన్నారు.కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉంటూ బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు.బిజెపికి ప్రజాబలం లేదని కేవలం ఈవీఎంల నమ్ముకొని అధికారంలో కొనసాగుతున్నారని ఆరోపించారు. డోర్నకల్ నియోజకవర్గంలో వర్గ పోరు లేదని అంతా కలిసి ఎగతాటిపై పనిచేస్తారని అన్నారు.అనంతరం పీసీసీ పరిశీలకులు డాక్టర్ పులి అనిల్ కుమార్ మాట్లాడుతూ...బిఎల్ఏ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బిఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ అధికృత బూత్ సాయి ప్రతినిధిగా వ్యవహరిస్తారన్నారు.అర్హత కలిగిన ఓటర్లందరినీ చేర్చడానికి మద్దతు ఇవ్వడం,నిజమైన ఓటర్లను తప్పుగా తొలగించకుండా నిరోధించాలి అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓతో సన్నితంగా సమన్వయం చేసుకుంటూ,ఓటర్లను సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా ఈ పని చేయాలని అన్నారు.అనంతరం ఏఐసీసీ పరిశీలకులు హవీజ్ ఖాన్ మాట్లాడుతూ సమగ్ర ఓటరు నమోదు అర్హులైన ఓటర్లందరినీ యువత మహిళలని నమోదు చేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,యువ నాయకులు నూకల అభినవరెడ్డి,మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రవినాయక్, సర్పంచులు,వార్డు కౌన్సిలర్లు,ఏడు మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు..

**మందమర్రి,జూన్10(సూర్యరేఖ)**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, మందమర్రి పట్టణ యూత్ అధ్యక్షుడు ముదారపు శేఖర్ ఆధ్వర్యంలో మార్కెట్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ...బీసీల సామాజిక, రాజకీయ హక్కుల సాధన కోసం జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న కృషి ఆదర్శనీయమని అన్నారు.బీసీ వర్గాల గొంతుకను మరింత బలంగా వినిపించేందుకు హైదరాబాద్‌లో 'జేఎస్‌పీ మీడియా' పేరుతో కొత్త ఛానల్‌ను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా బీసీలకు




న్యాయమైన ప్రాతినిధ్యం, రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో సంఘం కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాల్,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్, నాయకులు మడ్డి వేణుగోపాల్ గౌడ్,ఎండి ఖలీం,జె.సత్యనారాయణ, మధుకర్,మొగిలి,యూత్ నాయకులు చీర్ల విక్రమ్, రాజు, శ్రావణ్,సాయి కిరణ్, రిద్విక్, సాత్విక్, అనిల్ తదితరులు పాల్గొని జాజుల శ్రీనివాస్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి..

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి.రాములు




**మందమర్రి,జూన్10(సూర్యరేఖ)**జిల్లాలోని ప్రజల నుంచి భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.బుధవారం జిల్లాలోని తాండూర్,నెన్నెల, మందమర్రి మండలాల తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి అధికారులతో సాదాబైనామా దరఖాస్తులు, భూభారతి పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం భూసమస్యలను పరిష్కరించేందుకు భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చి భూసంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సాదాబైనమా దరఖాస్తులను స్వీకరించి విచారణ చేపట్టడం జరుగుతుందని,ఇట్టి దరఖాస్తులను నిర్ణీత గడుపులోగా పకడ్బందీగా విచారణ చేపట్టి పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా విస్తృత తనిఖీలు..

ఎస్ఐ శ్రీధర్



**రామకృష్ణాపూర్,జూన్10(సూర్యరేఖ)** గంజాయి నిర్మూలన లక్ష్యంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.రామగుండం పోలీస్ కమిషనర్, డీసీపీ ఆదేశాల మేరకు గంజాయి సేవనం, విక్రయాలపై వచ్చిన సమాచారం ఆధారంగా అనుమానితుల ఇళ్లలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి తనిఖీలు నిర్వహించారు. గంజాయిని ఎక్కడైనా దాచిపెట్టినా డాగ్ స్క్వాడ్ సహాయంతో గుర్తించే అవకాశం ఉంటుందని ఎస్ఐ జె.శ్రీధర్ తెలిపారు.గంజాయి సేవించే వారు, విక్రయించే వారు వెంటనే ఆ కార్యకలాపాలను విరమించుకోవాలని, లేనిపక్షంలో చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తెలంగాణ ప్రభుత్వం గంజాయి నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన ఈగల్ ప్రత్యేక బృందం నిరంతరం నిఘా ఉంచుతూ పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి తమ ప్రాంతంలో గంజాయి విక్రయాలు లేదా సేవనం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## విద్యా వ్యాప్తికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు..

నాణ్యమైన విద్యకు ప్రోత్సాహం.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,జూన్10(సూర్యరేఖ)** రాష్ట్రంలో విద్యా వ్యాప్తి కోసం ప్రయత్నిస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహాలను ఇస్తున్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించారు.అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడలో బుధవారం మాకోస్ ప్లేస్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మారుతున్న సామాజిక పరిస్థితులలో ప్రతి ప్రాంతంలో ప్లేస్కూల్ ప్రాధాన్యత పెరిగిందని అన్నారు.పిల్లల భవిష్యత్తు పునాదులు వేయడంలో ప్లేస్కూల్ పాత్ర కీలకమైనదని తెలిపారు.వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల పనితీరును మెరుగుపరచడానికి గతంలో ఎన్నడు లేని విధంగా చర్యలు తీసుకుంటుందని వివరించారు.తక్కువ ఫీజులకు నాణ్యత గల విద్యను అందించే విద్యాసంస్థలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు.నాలుగు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ఉన్న తను విద్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానని చెప్పారు. మాకూన్స్ ప్రిన్సిపల్ వై.నవీన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు మొంద్రా నరసింహ, కొలను సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి,నల్లింగ్ రమేష్,పెంటారెడ్డి, విజయ్ కుమార్, వెంకటేష్, జయానంద రెడ్డి, కొండమీద హరినాథ్ ,నర్సింగరావు, బొక్క ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# కుల్సుంపురా పి.ఎస్ లో నవజాత మగశిశువు అక్రమ విక్రయంపై జీరో ఎఫ్.ఐ.ఆర్ నమోదు..







**తదుపరి దర్యాప్తుకై నందిగామ పి.ఎస్ కు బదిలీ.**

**నాంపల్లి,హైదరాబాద్,జూన్10(సూర్యరేఖ)** ఒక నవజాత మగశిశువును చట్టవిరుద్ధంగా విక్రయిస్తున్నారనే సమాచారం రావడంతో శిశు సంక్షేమశాఖ ప్రాథమిక విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఈ విషయమై శిశుసంక్షేమశాఖ ఫిర్యాదుతో కుల్సుంపురా పి.ఎస్ లో నవజాత మగ శిశువు అక్రమ విక్రయంపై జీరో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..విషయాల్లోకి వెళితే ..సుమారు 18సంవత్సరాలుగా పిల్లలు లేని మధుసూదన్, మీనా దంపతులు పిల్లల కోసం వెతుకుతున్న క్రమంలో వారు హైదరాబాద్ జియాగూడ, పుకట్ నగర్ నివాసి అయిన పోతరాజు సురేష్ తండ్రి నర్సింగరావును సంప్రదించి, తమకు ఒక బాబును ఇప్పించాల్సిందిగా సహాయం కోరారు.దీనితో సురేష్ వెంటనే పద్మ పల్తియా భర్త గోపి పల్తియా,లను సంప్రదించాడు.వీరిద్దరూ మధ్యవర్తులుగా మారి ఒక నవజాత మగ శిశువును అప్పగించేందుకు ఏర్పాట్లు చేశారు.మోహన్,సంధ్య దంపతులకు గత నెల 28న తుక్కుగూడలోని ఒక లక్ష్మి ప్రైవేట్ హాస్పిటల్ లో మగ పిల్లడు జన్మించాడు,మోహన్‌కు బంధువు అయిన పద్మకు ఆ బాబును అప్పగించేందుకు మోహన్, సంధ్య దంపతులు అంగీకరించారు.ఈ ఒప్పందం ప్రకారం, రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పరిధిలోని జె.పి.దర్గా వద్ద మధ్యవర్తి సురేష్ సమక్షంలో, మధుసూదన్,మీనా దంపతులు రూ.1.70 వేల నగదును మధ్యవర్తి అయిన పద్మకు చెల్లించి,ఆ నవజాత శిశువును తమ ఆధీనంలోకి తీసుకున్నారు. చట్టప్రకారం దత్తతకు చట్టపరమైన నిబంధనలను పాటించకుండా పూర్తిగా అక్రమంగా నిర్వహించారు.సుమారు 12 రోజుల వయస్సు ఉన్న సదరు అపరిచిత మగ శిశువును చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హైదరాబాద్ సమక్షంలో ప్రవేశపెట్టగా వారి ఆదేశాల మేరకు బాబుకు సురక్షిత రక్షణ మరియు సంరక్షణ కల్పించే నిమిత్తం అమీర్‌పేట్,మధురానగర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న 'శిశు విహార్' లో చేర్చడం జరిగింది. కుల్సుంపురా పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి తదుపరి విచారణ నిమ్మితం నెరం జరిగిన అసలు ప్రదేశం రంగారెడ్డి జిల్లాలోని నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది కావున తదుపరి దర్యాప్తు,రీ రిజిస్ట్రేషన్ నిమిత్తం అసలు ఫిర్యాదును మరియు దానికి సంబంధించిన అన్ని రికార్డులను అధికార పరిధి కలిగిన నందిగామ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయడం జరిగిందని కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు..

# పరిశుభ్రత--పర్యావరణ పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం..






**మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్**

**బెల్లంపల్లి,జూన్10(సూర్యరేఖ)** ప్రజాపాలన--99 రోజుల ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 02, 03, 04, 09, 12, 14, 16, 20, 23 వార్డుల్లో బుధవారం వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, సంబంధిత వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజాఆరోగ్య పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, పారిశుద్ధ్య చెత్త, హానికారక చెత్తగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. రోడ్లపై, ఖాళీ స్థలాల్లో, మురుగు కాలువల్లో చెత్త వేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ప్లేట్లు తదితర వస్తువుల వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని కోరారు. ఒకసారి వినియోగించి పారవేసే ప్లాస్టిక్ పదార్థాలు పూర్తిగా కుళ్లిపోవడానికి 400 నుంచి 500 సంవత్సరాల వరకు సమయం పడుతుందని, దీంతో భూమి, నీరు, జీవావరణంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున ప్రజలు,వ్యాపారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత మరియు ప్రజా భద్రత విషయంలో అందరి సహకారంతో పరిశుభ్రమైన, హరిత బెల్లంపల్లి నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ బాధ్యతగా పరిశుభ్రతను పాటిస్తూ మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## శ్రీశ్రీనగర్ కాలనీ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు.!

**రూ.90 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం-నిధులు మంజూరు చేయించిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)** శివారు కాలనీలలోనూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి జీహెచ్ఎంసీ పరిధిలోని కాలనీలతో సమానంగా అభివృద్ధి చేయనున్నట్లుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని శ్రీశ్రీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు ఇటీవల ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు.దీంతో రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.90లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు.కాలనీలో జరుగుతున్న సీసీరోడ్ల నిర్మాణ పనులను బుధవారం ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.కాలనీలో నెలకొన్న ఇతర సమస్యల పరిష్కారానికి కూడా కావాల్సిన నిధులను మంజూరు చేయించి పనులను చేయించేలా కృషి చేస్తానని రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలోఎస్.నాగరాజు ,అరురు కిషోర్ కుమార్ ,అప్పన శ్రీనివాస్ ,సల్లా ప్రభాకర్ రెడ్డి,ఇలేష్ యాదవ్ ,వై.ఎస్.ఎన్.మూర్తి ,మల్లా రెడ్డి ,శంకర్ గౌడ్ , ఎం.వి.ఎస్.ప్రసాద్ ,జి.పుల్లారావు ,నారాయణ మూర్తి ,జి.శ్రీనివాస్ ,వెంకటచారి ,భాస్కర్,పల్లవి , అప్పన వెంకటకుమారి ,హరికుమారి ,రాధ , స్వరూప ,శోభ ,అనంత పద్మ ,జయమ్మ ,వీరమణి , బి.అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఎ లేఔట్ లో రెసోనన్స్ స్కూల్ ప్రారంభోత్సవం..

**విద్యార్థులకు ఉన్నత విద్యా బోధనలు నేర్పించి ఉత్తమ ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి..**

**భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి**







**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)**ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో నూతన రెసోనన్స్,ఉత్తమ ప్రతిభ కనబరచడానికి సూత్రం రెసోనన్స్ స్కూల్ అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న రెసోనన్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి పాల్గొని స్కూల్ చైర్మన్ పూర్ణచంద్రరావు ,ప్రిన్సిపల్ మాధురిరెడ్డి,లకు శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులకు ఉన్నత విద్య బుద్ధులు నేర్పించి భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మేకల మధుసూదన్ రెడ్డిని స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ నగర్ పిఎస్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్,స్కూల్ స్టాఫ్ సింగం , అసోసియేషన్ సభ్యులు శ్రీధర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి , భవనేశ్వర్ రెడ్డి ,మహేష్ చారి ,ప్రదీప్ రెడ్డి ,సంతోష్ , సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి,పారిశుధ్యం,ఓటరు జాబితా సవరణపై నెన్నెల గ్రామసభలో విస్తృత చర్చ..



**నెన్నెల్,జూన్10(సూర్యరేఖ)** నెన్నెల మండలంలోని నెన్నెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎండీ ఇబ్రహీం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సమావేశంలో వరదల నిర్వహణ, భద్రతా చర్యలు,ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ--2026,ఘన వ్యర్థాల నిర్వహణ,పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, హరితహారం, గ్రామాభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో శ్రీనివాస్, సర్పంచ్ ఎండీ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ...గ్రామ పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణ,తాగునీటి సంరక్షణ, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఓటరు జాబితా సవరణలో ప్రజల భాగస్వామ్యం,ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పించారు.గ్రామసభలో ఉపసర్పంచ్, ఎస్ఐ రామకృష్ణ,జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మధుమోహన్,వివిధ శాఖల అధికారులు,వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది,ఆశావర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన

**మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి**



**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ జెండా నుండి మిర్చి బండి వరకు గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పరిశీలించారు.ఈ సందర్భంగా బండారు శ్రీవాణి మాట్లాడుతూ...ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కార్పొరేటర్ ఫండ్ ద్వారా రూ.17.50 లక్షలు మంజూరు చేయించుకుని సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.కాలనీవాసుల ఇబ్బందులను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారు వెంకట్రావు,బొడ్డుపల్లి దానయ్య,దామోదర కామేశ్వరరావు, కొండ సతీష్, మహిళా నాయకురాలు వీణ,శీలం సుధాగౌడ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో బీరప్పగడ్డలో రూ.34లక్షలతో ప్రారంభమైన బాక్స్ డ్రైన్ పనులు..





స్టార్మ్ వాటర్ డ్రైన్ (బాక్స్ డ్రైన్)పనులను పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ నుండి లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధి వరకు సుమారు రూ.34లక్షలతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ (బాక్స్ డ్రైన్) పనులను జిహెచ్ఎంసి అధికారులు,బస్తీ వాసులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...బీరప్పగడ్డ శ్రీనగర్ కాలనీ ఇస్త్రీ డబ్బా నుండి లైబ్రరీ ఎదురుగా ఉన్న వీధిలో స్టార్మ్ వాటర్ డ్రైన్ (బాక్స్ డ్రైన్)ని సుమారు రూ.34 లక్షలతో నిర్మిస్తున్నామని,గత 30-40 సంవత్సరాల ముందు వేసిన పురాతనమైన ఓపన్ నాళాలు ఉండి,ఆ ఓపెన్ నాళాలు శిథిలావస్థలకు చేరి ఎలుకలు పందికొక్కులతో బస్తీ మాసులో తీవ్ర ఇబ్బంది పడుతున్న దృశ్య,అదేవిధంగా వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని చెప్పిన బస్తీ వాసుల అభ్యర్థన మేరకు వీటన్నిటి పరిష్కారం కొరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ (బ్యాంక్ డ్రైన్)నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.నిర్మాణం పూర్తి అవ్వడంతో బీరప్పగడ్డ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వర్షపు నీరు, ఎలుకల, పందికొక్కుల బెడదతో విముక్తి పొందుతారని అన్నారు.30, 40 సంవత్సరాల నుండి ఎ నాయకుడు పట్టించుకోని స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ మురికి నాళాలను చెప్పిన వెంటనే ప్రత్యేక శ్రద్ధతో వీటి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం చేయిస్తున్న రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కి బస్తీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, వంజరి నర్సింగరావు,పండ్ల కిషన్ గౌడ్,తిరుపతి యాదవ్,వెంకట్ రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ, బంటి గౌడ్, శంకరయ్య, వరమ్మ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వెలవెలబోయిన13,18, వార్డు సభలు..

**అధికారులు గైర్హాజరు,ప్రజల స్పందన కరువు..!**

**గ్రామ సభల్లో వార్డు ఆఫీసరే ప్రధాన అధికారులు..**

**నిధులు లేని వాగ్దానాలు,అమలు కాని పనులు**



**ఖమ్మం,జూన్10(సూర్యరేఖ)** ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై చర్చించేందుకు నిర్వహించిన వార్డు సభలు ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి.ఒకవైపు వివిధ శాఖలకు చెందిన అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోగా, మరోవైపు ప్రజల నుంచి కూడా స్పందన కరువైంది. దీంతో సభలు వెలవెలబోయిన వాతావరణంలో ముగిశాయి.99రోజుల ప్రణాళిక అంశాలలో ఏ ఒక్కటి ముదుకు సాగడం లేదు. వార్డుల్లో తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, తదితర సమస్యలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచించాల్సిన, సభలకు ప్రజలు పెద్దగా హాజరు కాలేదు. అదే సమయంలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖలతో పాటు ఇతర కీలక శాఖల అధికారులు కూడా పూర్తిస్థాయిలో పాల్గొనకపోవడంతో సమస్యలపై స్పష్టమైన సమాధానాలు లభించలేదని పలువురు కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సభలకు ప్రజలు రాకపోవడం, అధికారులు అందుబాటులో లేకపోవడంతో తమ వార్డుల సమస్యలను ఎవరి దృష్టికి తీసుకెళ్లాలో తెలియక కౌన్సిలర్లు అయోమయంలో పడిన పరిస్థితి కనిపించింది. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాల్సిన వార్డు సభలు కేవలం వార్డు అధికారితో మమా అనిపిస్తున్నారు.బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిచిన వాటిల్లో పక్షపాత ధోరణి కనిపిస్తుంది అని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు సభలు కీలక వేదికలని, భవిష్యత్తులో అధికారులు పూర్తి స్థాయిలో హాజరుకావడంతో పాటు ప్రజలకు ముందస్తు సమాచారం ఇచ్చి వారి భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం నిర్వహించిన వార్డు సభలు మాత్రం ఆశించిన ఫలితాలు ఇవ్వక వెలవెలబోయిన కార్యక్రమాలుగా మిగిలిపోయాయి.

# హబ్సిగూడ కాకతీయనగర్ లోని చైతన్య కాలేజీపై అధికారుల చర్య--కాలేజీ సీజ్



**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)** హబ్సిగూడా డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నెం-3, కాకతీయనగర్లో నిర్వహిస్తున్న చైతన్య కాలేజీపై ఒక సంవత్సరం నుంచి హైకోర్టులో కేసు కొనసాగుతున్న విషయం తెలిసిందే.అవసరమైన అనుమతులు లేకుండా కాలేజీ నిర్వహిస్తున్నారని స్థానిక కాలనీవాసులు మరియు కాలనీ సంక్షేమ సంఘాలు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఇంటర్మీడియట్ బోర్డు,విద్యాశాఖ,ఇతర శాఖలకు అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ సరైన చర్యలు లేకపోవడంతో స్థానిక ప్రజలు శాంతియుతంగా తమ నిరసనను కొనసాగించారు. నివాస ప్రాంతానికి మాత్రమే అనుమతులు ఉన్న ప్రాంతంలో కాలేజీ నిర్వహించడం వల్ల స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించగా వారికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి మద్దతుగా నిలిచారు. శాంతియుతంగా ధర్నా నిర్వహించిన వారిని పోయి పోలీసులు అక్కడి నుంచి తరలించి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. ప్రజల నిరసన అనంతరం సంబంధిత అధికారులు కాలేజీని పరిశీలించి, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటూ చైతన్య కాలేజీని సీజ్ చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో తమ హక్కుల కోసం పోరాడిన కాలనీవాసుల విజయం ఇది అని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు..




**రామాయంపేట,జూన్10(సూర్యరేఖ)** రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి చెప్పారు.బుధవారం కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవం గల అధ్యాపకులతో మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.10వ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు.తెలుగు ఇంగ్లీష్ మీడియాలలో జనరల్ ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ఆమె చెప్పారు.ప్రతి కోర్సులో డిజిటల్ తరగతుల ద్వారా విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు.ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ఉపకార వేతనాలు ఉచిత బస్ పాసు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా విద్యార్థులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆమె వివరించారు.ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన అందించడం జరుగుతుం దన్నారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతు oదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాలప్రకాష్, ఆంజనే యులు,బాబురావు,యాదగిరి,సురేందర్ రెడ్డి, అశోక్ గౌడ్ ,సాయికుమార్ విద్యార్థులు ఉన్నారు.

## కాకతీయనగర్ చైతన్యకాలేజీ సమస్యపై ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డిని కలిసిన స్థానిక నాయకులు



**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ పరిధిలోని కాకతీయన గర్లో కొనసాగుతున్న చైతన్యకాలేజీ సమస్యకు సంబంధించి స్థానిక నాయకులతో కలిసి బుధవారం ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి సమస్యను వివరంగా వివరించారు.కాలనీవాసుల ఆందోళనలు, కాలేజీకి అవసరమైన అనుమతుల విషయంలో ఉన్న అభ్యంతరాలు,స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వినతిని శ్రద్ధగా విన్న కొండల్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులతో ఈ విషయంపై చర్చించి,తగిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాలనీవాసుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని ,చట్టబద్ధంగా అవసరమైన చర్యలు తీసుకుని తగిన పరిష్కారం లభిస్తుం దని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రామచంద్రరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చిన్నబత్ని ముఖేష్ ..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్10(సూర్యరేఖ)**భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి జన్మదినం సందర్భంగా భారతీయ జనతాపార్టీ అసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్షులు చిన్నబత్ని ముఖేష్ మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ 12ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రపంచంలోనే భారత్ ను ఒక శక్తివంతమైన దేశంగా మోడీ తీర్చి దిద్దుతున్నారని,భారతదేశంలో అతి ఎక్కువ రోజులు ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నరేంద్రమోడీ 12 ఏళ్లు పూర్తి చేసుకోవడం పార్టీకి,దేశానికి గర్వకారణమన్నారు.సబ్ కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆర్థికంగా వికసిస్తున్నటువంటి భారత్ ను వికసిత్ భారత్,జన్ కల్యాను భారత్ గా తీర్చిదిద్దేందుకు ముందుకు సాగుతున్నారని,ప్రపంచంలోనే భారత్ ను ఒక శక్తివంత దేశంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

## రైతులు పంట మార్పిడి విధానం పాటించాలి..

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి..

## బాల్యతండా సర్పంచ్ జరుపుల కాలు నాయక్





**మరిపెడ,జూన్10 (సూర్యరేఖ).**గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ జరుపుల కాలు నాయక్ అన్నారు.ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా బుధవారం మహబూబా బాద్ జిల్లా మరిపెడ మండలం బాల్యతండా గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ జరుపుల కాలునాయక్ అధ్యక్షతన జరిగిన సభలో పంట మార్పిడి,మహిళల భద్రత మరియు స్త్రీ సంక్షేమ కార్యక్రమం,వర్షాకాల సన్నద్ధతలో భాగంగా శానిటేషన్,సైడ్ డ్రైన్,ల పూడిక తీత,పొదల తొలగింపు,త్రాగు నీరు,జల సంరక్ష-మన సంరక్షణ,ఘన వ్యర్థాల నిర్వహణ,మొక్కల పెంపకం,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,రోడ్డు భద్రత (అరైవ్ అలైవ్)మరియు నోడ్రగ్స్,విపత్తు నిర్వహణ,తడి,పొడి వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సభకు ఏఎస్ఐ మహేందర్,ఏఈఓ అనూష,అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ అభివృద్దే లక్ష్యమని,అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు .గ్రామ అభివృద్దే ధ్యేయంగా ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు.సమస్యల పరిష్కారానికి గ్రామసభ చక్కని వేదిక అని పేర్కొన్నారు.గ్రామ సభలో ప్రస్తావించిన ప్రతి అంశాన్ని పరిశీలించి, దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని,గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ తెలిపారు.రానున్న వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,సీజన్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో వీధుల్లో చెత్త వేయవద్దు అన్నారు.తడి,పొడి చెత్తను వేరుచేసి చెత్త బండిలో వేయాలని కోరారు.రైతులు పంట మార్పిడి విధానం పాటించాలని,వాణిజ్య పంటలపై దృష్టి సారించాలని తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,పచ్చిరొట్ట విత్తనాలు జీలుగులు,జనముల పంటను సాగు చేయాలన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.యువత డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,కార్యదర్శి,ప్రజాప్రతినిధులు, అంగన్వాడి టీచర్స్,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వచ్చాడు..వెళ్లాడు..ఉప్పల్‌కు ఒరిగిందేమిటి





ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బీజేపీ ప్రజా పోరు దీక్ష..

**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ చేసి వెళ్లినా,ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై ఒక్క స్పష్టమైన హామీ కూడా ఇవ్వలేదని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బీజేపీ చేపట్టిన "ప్రజల కోసం--ప్రగతి కోసం"ప్రజాపోరు దీక్ష ఉప్పల్ రింగ్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ...సీఎం పర్యటనలో ఉప్పల్ ప్రజల ఎన్నో ఏళ్ల డిమాండ్లు పూర్తిగా విస్మరించబడ్డాయని విమర్శించారు.కేవలం శంకుస్థాపనలు,సభలకే పరిమితమైన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి చూపడం లేదన్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇప్పటివరకు స్థలం కేటాయించకపోవడంతో పాటు,భవన నిర్మాణానికి అవసరమైన నిధులను కూడా ప్రకటించలేదని మండిపడ్డారు.అలాగే దశాబ్దాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.నియోజకవర్గంలోని పలు బస్తీల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,డ్రైనేజ్ వ్యవస్థ ఆధునీకరణకు ఒక్క రూపాయి నిధి కూడా ప్రకటించలేదని విమర్శించారు.ఉప్పల్ భాగాయత్ భూయజమానుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం,ఉప్పల్ బస్ టెర్మినల్ నిర్మాణంపై కనీస ప్రకటన కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీల్లో మంచినీటి సరఫరా సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అంతర్గత రహదారుల అభివృద్ధికి కూడా నిధులు కేటాయించలేదని ఆరోపించారు.అలాగే చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు ఇప్పటి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు సంబంధించిన ఈ కీలక అంశాలన్నింటినీ పక్కనపెట్టి కేవలం ప్రచార కార్యక్రమాలకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించిన ప్రభాకర్,ఉప్పల్ అభివృద్ధి కోసం బీజేపీ పోరాటం కొనసాగు తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గొరిగెకృష్ణ,మహంకాళి లక్ష్మణ్ ,రావుల బాలకృష్ణగౌడ్, గోంగులూరి శ్రీనివాస్ శర్మ,దేవసాని బాలచం దర్, మల్లెల నర్సింగ్ రావు, పోతగాని గోపాల్ గౌడ్, బండారువెంకట్రావు, వంగాల సంతోష్ గుప్తా,ఎల్లాచారి, మాజీ కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, బండి పద్మ, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, ఏసూరి యాదగిరి, రాజేందర్ గౌడ్,ప్రకాష్ గౌడ్,పుప్పాల వెంకటేష్, సతీష్,భరత్ రెడ్డి,తెలంగాణ సంపత్ ,సంఘీ స్వామియాదవ్,లతో పాటు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధరల భారం భరించలేక ప్రజలు విలవిల..కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ ధర్నా



**బెల్లంపల్లి,జూన్10(సూర్యరేఖ)**పెరిగిన పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం ఏఓ రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ మాట్లాడుతూ...బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల రుణాలు, పన్ను రాయితీలు ఇస్తూ సామాన్య ప్రజలపై మాత్రం పన్నుల భారం మోపుతోందని విమర్శించారు .పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్,పప్పులు,నూనెలు,కూరగాయల ధరలు నిరంతరం పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనం భారంగా మారిందన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, పేదలకు సబ్సిడీపై రేషన్ సరుకులు అందించాలని,నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకురావాలని, నల్లబజారు సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ధర్నాలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు,రేగుంట చంద్రశేఖర్,జోగుల మల్లయ్య, బోల్లం పూర్ణిమ,కె.వీరభద్రయ్యతో పాటు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలోతు రాంకోటి చిత్రపటానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నివాళి..



**మరిపెడ,జూన్10(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుర్రప్ప తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంజ్య తండలో ఇటీవల మరణించిన మాలోతు రాంకోటి చిత్రపటానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాలోతు రాంకోటి కుటుంబ సభ్యులను పరామర్శించారు.రాంకోటి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సూచించారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్,బోడ శ్రీను,గుగులోత్ నెహ్రూనాయక్,బాధే నాగయ్య,హలవత్ శంకర్ నాయక్, ఎడ్జెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం శ్రీను,ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్యారామ్మూర్తి నాయక్,మాలోత్ నరేష్,మంజానాయక్, బలరాం నాయక్,జగన్,మమాంజ్య బిక్కునాయక్,భూక్యా కిస్టు నాయక్ ,మాలోతు వెంకన్న నాయక్,రఘుపతి,హలవత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్



**కారేపల్లి,జూన్10(సూర్యరేఖ)**గాదెపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)ను వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్ బుధవారం సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు.గ్రామ సర్పంచ్ రంజిత్ తో కలిసి పాఠశాల ప్రాంగణం,తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణతో పాటు విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అదనపు సదుపాయాలను గుర్తించి,వాటిని త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని భట్టు అశోక్ కుమార్ హామీ ఇచ్చారు.పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందేలా కృషి కొనసాగుతుందని తెలిపారు.గ్రామ ప్రజలు,పాఠశాల సిబ్బంది ఈ సందర్శనను స్వాగతిస్తూ, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు త్వరగా అమలు కావాలని ఆకాంక్షించారు.

## సంఘం నుంచి తాటికొండ రవికుమార్ శాశ్వత బహిష్కరణ..



**మందమర్రి,జూన్10(సూర్యరేఖ)** మందమర్రి పట్టణ ఆర్ఎంపీ--పీఎంపీ అనుభవ వైద్యుల సంఘం సభ్యుడు తాటికొండ రవికుమార్‌ను సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరించినట్లు సంఘ నాయకులు తెలిపారు. సంఘ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం,రాష్ట్ర, పట్టణ కార్యవర్గ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల సంఘ ప్రతిష్ఠకు నష్టం కలిగిందని వారు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంఘ కార్యవర్గం అత్యవసర సమావేశం నిర్వహించి, రవికుమార్‌పై క్రమశిక్షణా చర్యగా శాశ్వత బహిష్కరణ విధించాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు వెల్లడించారు.ఇకపై ఆయనకు సంఘంతో ఎలాంటి అనుబంధం లేదని,సంఘం తరపున మాట్లాడే హక్కు లేదా ప్రాతినిధ్యం వహించే అధికారం లేదని స్పష్టం చేశారు.ఈ నిర్ణయాన్ని సంఘ అధ్యక్షుడు గోనె గోవర్ధన్,ప్రధానకార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి,రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, గౌరవ అధ్యక్షుడు చింతల పోశం, కట్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు సంయుక్త ప్రకటన ద్వారా వెల్లడించారు. సంఘ క్రమశిక్షణను కాపాడేందుకు అవసరమైన చర్యలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్దే లక్ష్యం..





**అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి..**

**లక్ష్మతండా సర్పంచ్ బానోత్ కర్ణ**

**మరిపెడ,జూన్10 (సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్దే లక్ష్యమని,అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ బానోత్ కర్ణ నాయక్ అన్నారు.ప్రజాపాలన- ప్రగతిప్రణాళికలో భాగంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మ తండా గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కర్ణనాయక్ అధ్యక్షతన జరిగిన సభలో మొక్కల పెంపకం,ప్లాస్టిక్ నిషేధం,పంట మార్పిడి, తాగునీరు, జల సంరక్షణ,తడి పొడి చెత్త నిర్వహణ,మొక్కల పెంపకం, రోడ్డుభద్రత, నో డ్రగ్స్,పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ అభివృద్ధి,సమస్యలపై విస్తృతంగా చర్చించి అవగాహన కల్పించారు.ఈ సభలో ఎంపీఓ సోమ్లాల్ నాయక్,ఏఈఓ రాజేంద్రప్రసాద్,ఆరోగ్య శాఖ,జీపీఓ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామ అభివృద్దే ధ్యేయంగా ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి గ్రామసభ చక్కని వేదిక అని పేర్కొన్నారు.గ్రామ సభలో ప్రస్తావించిన ప్రతి అంశాన్ని పరిశీలించి,దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యమని,ప్రతి ఒక్కరు వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు.రైతులు పంట అవశేషాలను తగలబెట్టవద్దని,ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, పచ్చిరొట్ట విత్తనాలను సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. రానున్న వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,సీజన్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలని,వీధుల్లో చెత్త వేయవద్దు అన్నారు. తడి,పొడి చెత్తను వేరుచేసి చెత్త ట్రాక్టర్ లో వేయాలని కోరారు.అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,కార్యదర్శి,వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్స్,ఆశ కార్యకర్తలు ,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీ డ్రైనేజీ సమస్యపై వేగంగా స్పందించిన కాంగ్రెస్ నాయకులు





**ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)-**

**శాశ్వత పరిష్కారానికి హామీ ఇచ్చిన జలమండలి అధికారులు**

**ఉప్పల్,జూన్10(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ 6వ లేన్‌లో నెలకొన్న తీవ్రమైన డ్రైనేజీ సమస్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు,సామాజిక కార్యకర్త ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)స్పందించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.డ్రైనేజీ లైన్‌లో ఏర్పడిన అడ్డంకులు,అవుట్‌లెట్ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల మురుగు నీరు ఇళ్లలోకి తిరిగి వస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇర్షాద్ ఖాన్ గుర్తించి వెంటనే ఈ సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సమస్య తీవ్రతను గుర్తించిన పరమేశ్వర్ రెడ్డి వెంటనే హెచ్ ఎండబ్ల్యు ఎస్,ఎస్ బి అధికారులతో మాట్లాడి అత్యవసర చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇర్షాద్ ఖాన్ నిరంతర ఫాలోఅప్ ఫలితంగా మరుసటి రోజే ఉప్పల్ జలమండలి మరియు సిబ్బంది సంఘటనా స్థలాన్ని సందర్శించి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకుని,సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.అధికారులు వెంటనే కాలనీలోని డ్రైనేజీ లైన్లను శుభ్రపరచడం,మ్యాన్‌హోల్స్‌లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించడం, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేపట్టాలని నిర్వహణ సిబ్బందిని ఆదేశించారు.అదేవిధంగా ఈ సమస్యపై ఉన్నతాధికారులతో చర్చించి అవసరమైతే కొత్త డ్రైనేజీ లైన్ ఏర్పాటు ద్వారా శాశ్వత పరిష్కారం కల్పిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ...ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి స్పందించిన ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.శ్రీనగర్ కాలనీ ప్రజలు కూడా సమస్యపై తక్షణ స్పందన చూపిన కాంగ్రెస్ నాయకత్వానికి, జలమండలి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రజలతో కలిసి నిరంతరం ఫాలోఅప్ చేస్తానని ఇర్షాద్ ఖాన్ హామీ ఇచ్చారు."ప్రజల సమస్యలే మా ప్రాధాన్యత...ప్రజల కష్టాలకు పరిష్కారం చూపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ప్రతి ఇంటికి ఉపశమనం కలిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది"అని ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పేర్కొన్నారు.

## మేస్త్రీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన చిత్తలూరి వీరయ్య

**భారీ ర్యాలీతో అశ్రునివాళి.. కన్నీరుమున్నీరైన తోటి కార్మికులు**



**కారేపల్లి,జూన్10(సూర్యరేఖ)**సింగరేణి మండలంలో మేస్త్రీ వృత్తికి ప్రతీకగా నిలిచిన ప్రముఖ మేస్త్రి చిత్తలూరి వీరయ్య మృతి కార్మిక లోకాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది.బుధవారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడవడంతో కుటుంబ సభ్యులు,బంధువులు,స్నేహితులు, తోటి మేస్త్రీలు, నిర్మాణ కార్మికులు శోకసంద్రంలో మునిగిపోయారు.నెల రోజుల క్రితం ఖమ్మం నుంచి కారేపల్లి వస్తుండగా మంచుకొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వీరయ్య మేస్త్రికి హైదరాబాద్‌తో పాటు ఖమ్మంలోనూ మెరుగైన వైద్యం అందించినప్పటికీ ఆయన ప్రాణాలను వైద్యులు కాపాడలేకపోయారు. గత మూడు దశాబ్దాలుగా సింగరేణి మండలంలో అనేక భవనాల నిర్మాణంలో తనదైన ముద్ర వేసిన వీరయ్య మేస్త్రి, నాణ్యమైన పనితనం, నిజాయితీ, సాదాసీదా జీవనం, అందరితో కలిసిపోయే స్వభావంతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. "మేస్త్రీ అంటే వీరయ్య...వీరయ్య అంటే నమ్మకం"అనే పేరును ఆయన సంపాదించుకున్నారు. ఆయన మృతికి నివాళిగా కారేపల్లి క్రాస్ రోడ్డు నుంచి కారేపల్లి వరకు వందలాది మంది మేస్త్రీలు, నిర్మాణ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి అశ్రునివాళులు అర్పించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు కార్మికులు భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమయ్యారు. చిత్తలూరి వీరయ్యకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారం కావడంతో ఆయన మృతి ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. కుటుంబ సభ్యులను పరామర్శించిన గ్రామస్తులు,కార్మికులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన పార్థివ దేహాన్ని స్వగ్రామమైన విశ్వనాథపల్లికి తరలించగా,మార్గమధ్యంలో ప్రజలు స్వచ్ఛందంగా నివాళులర్పించారు."చిత్తలూరి వీరయ్య అంటే తెలియని వారు లేరు.ఆయన మరణంతో సింగరేణి ప్రాంతం ఓ నిష్ణాత మేస్త్రిని కోల్పోయింది"అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## అక్రమ మట్టి దందా,అధికారులపై దౌర్జన్యాలను అరికట్టాలి..

**కొండబోయిన నాగేశ్వరరావు**



**కారేపల్లి,జూన్10(సూర్యరేఖ)** మండలంలో అధికార పార్టీ అండదండలతో అక్రమ మట్టి తరలింపు జరుగుతుండడమే కాకుండా, అడ్డుకున్న రెవెన్యూ అధికారులపై దౌర్జన్యాలకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు.బుధవారం ఆయన మండల కార్యదర్శి కె. నరేంద్రతో కలిసి మాట్లాడుతూ...గోదాం నిర్మాణం పేరుతో గంగాదేవి గుట్టతో పాటు కొత్తతండా గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలింపు జరుగుతోందని ఆరోపించారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన పరిస్థితుల్లో ఎమ్మెల్యే అనుచరులమంటూ అధికారులనే బెదిరించడం దురదృష్టకరమన్నారు. కొత్తతండాలో అక్రమ మట్టి తరలింపుపై విచారణకు వెళ్లిన సింగరేణి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ),జీపీఓ తదితర అధికారులపై దౌర్జన్యానికి పాల్పడి,వారి వాహనం తాళాలు లాక్కొని నిర్బంధించడం చట్టవ్యవస్థకు సవాలుగా మారిందన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెళ్లి తాళాలు ఇప్పించినప్పటికీ,దౌర్జన్యానికి పాల్పడిన వారిపై లేదా అక్రమ మట్టి రవాణా చేస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి రవాణాను తక్షణమే నిలిపివేసి, ప్రకృతి సంపదను కాపాడేందుకు జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మండల వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులపై దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చట్టం ముందు అందరూ సమానమేనని,అధికార పార్టీ నాయకులైనా,ఎమ్మెల్యే అనుచరులమని చెప్పుకునే వారైనా ఒకే విధమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వజ్జా రామారావు,తలారి దేవప్రకాష్, వడ్డే అజయ్‌బాబు, బానోత్ బన్సీలాల్, కేసగాని ఉపేందర్,అజ్మీర శోభన్, సీతారాములు, రామ్మూర్తి, సైదులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో జలసంరక్షణ మన సంరక్షణపై అవగాహన..



**నిజాంపేట,జూన్10(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ,నగరం, బచ్చురాజ్ పల్లి,చౌకత్ పల్లి,నగరం,గ్రామాలలో బుధవారం ఘన వ్యర్థాల నివారణ 2026పై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరిగింది .గ్రామాలలో నాలుగు రకాల చెత్త పై అవగాహన తడి చెత్త,పొడి చెత్త,హానికర చెత్త,మరియు సానిటరీ చెత్తపై గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు.గ్రామాలలో మూఢనమ్మకాలను నమ్మవద్దని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే జలసంరక్షణ మన సంరక్షణపై ప్రజలచే ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజిరెడ్డి,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,ఎస్సై రాజేష్,సర్పంచులు బొమ్మనమల్లేశం,అంతంపల్లి సుశీల సురేష్,మడవాత్ సునీత బాబు,శైలజ శ్రీనివాస్, కార్యదర్శులు హరిహుస్సేన్,జితేందర్,శ్యామల,ఉప సర్పంచ్ నాజం,టెక్నికల్ అసిస్టెంట్ రవితేజ,రమ్య, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సీనియర్ పి.ఓ వంశీకి ఘన సన్మానం..



**మందమర్రి,జూన్10(సూర్యరేఖ)** మందమర్రి ఏరియా నుంచి భూపాలపల్లి ఏరియాకు బదిలీపై వెళ్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ (పి.ఓ) వంశీని జీఎం ఆఫీస్ ఏఐటీయూసీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు వంశీకి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, మందమర్రి ఏరియాలో విధులు నిర్వహించిన కాలంలో వంశీ కార్మికులు, ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పరిపాలనా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని కొనియాడారు.భూపాలపల్లి ఏరియాలో కూడా ఆయన సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్కేపీ బ్రాంచి కార్యదర్శి అక్బర్ అలీ, జీఎం చర్చల ప్రతినిధి సీవీ రమణ,జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ సృజన గీతిక,కమిటీ సభ్యులు జ్యోతి, జలధి, లక్ష్మణ్,లక్కాకుల శ్రీనివాస్‌తో పాటు దేవులపల్లి శ్రీనివాస్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్మన్ భాషా శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు..







రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మందమర్రి,జూన్10(సూర్యరేఖ)** జర్మన్ భాష శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, టాస్క్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, టామ్ కామ్ మేనేజర్ నాగభారతి లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని,ముఖ్యంగా జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో నర్సింగ్, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో లక్షలాది ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయని, తెలంగాణ యువత అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్ర ప్రభుత్వం టాస్క్ ద్వారా జర్మన్ భాషా శిక్షణ అందిస్తుందని తెలిపారు.తాను పారిశ్రామికవేత్తగా పని చేసిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ మార్కెట్ ఉన్న ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించడం వల్ల వేలాది మందికి ఉపాధి కల్పించగలిగామని తెలిపారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జర్మనీలో నెలకు 2 లక్షల 50 వేల రూపాయలు, ఆపైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ ఏజెన్సీల మోసాలకు గురి కాకుండా ప్రభుత్వ సంస్థ అయిన టాస్క్ ద్వారా శిక్షణ పొంది విదేశీ ఉద్యోగాలను పొందాలని, ఇప్పటికే ఈ కార్యక్రమానికి 112 మంది యువత నమోదు చేసుకున్నారని,వారందరికీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు నెలకు 2 వేల రూపాయల స్టైఫండ్ అందిస్తోందని,అదే విధంగా జర్మన్ భాషా శిక్షణ పొందుతున్న అభ్యర్థులలో 80 శాతం హాజరు నమోదు చేసుకున్న వారికి కాకా వెంకటస్వామి ట్రస్ట్ తరఫున అదనంగా నెలకు 1 వేయి రూపాయల స్టైఫండ్ అందిస్తామని తెలిపారు. మందమర్రిలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి వారం తాను స్వయంగా శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అభ్యర్థులతో కలిసి జర్మన్ భాషను నేర్చుకుంటానని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.అంతకుముందు క్లబ్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జర్మన్ భాషా శిక్షణలో బీటూ సర్టిఫికేషన్ పూర్తి చేసిన మరియన్ పాసల్, హుబా ఫాతిమా లకు ఆఫర్ లెటర్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు,శిక్షకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖేత్ బచావో అభియాన్‌లో నేల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన..





**మందమర్రి,జూన్10(సూర్యరేఖ)**అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో రైతులకు నేల ఆరోగ్యం, ప్రకృతి వ్యవసాయం, పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో హోం సైన్స్ శాస్త్రవేత్త డా.గెడ్డం ప్రియసుగంధి రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు.ఇంటి పరిసరాల్లో పోషకాహార తోటలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాజా కూరగాయలు, ఆకుకూరలు అందుబాటులో ఉండటంతో పాటు కుటుంబ పోషకాహారం మెరుగుపడుతుందని తెలిపారు.రైతులు పండించే మామిడి, టమాటా వంటి పంటలకు విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.మామిడితో జామ్, జ్యూస్, పల్ప్, పికిల్, టమాటాతో సాస్, కెచప్, ప్యూరీ వంటి ఉత్పత్తులను తయారు చేసి విక్రయించడం ద్వారా లాభాలు పెంచుకోవచ్చన్నారు. అధికంగా యూరియా వాడటం వల్ల నేల సారవంతత దెబ్బతింటుందని హెచ్చరించారు.అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు సమతుల్య ఆహారం అత్యంత అవసరమని పేర్కొంటూ, పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.రాజశేఖర్, సర్పంచ్ సేగ్యం వెంకటేష్,ఉపసర్పంచ్ సుద్దుల రాజేశ్వరి,వార్డు సభ్యులు, వివో అధ్యక్షురాలు అబ్బోజు సంజన, పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పర్వతాపూర్ లో విజయవంతమైన గ్రామసభ..

పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు,అధికారులు

గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్న సర్పంచ్ తార్యా నాయక్..

**రామాయంపేట,జూన్10(సూర్యరేఖ)** మండలంలోని పర్వతాపూర్ గ్రామ అభివృద్ధికై అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నట్టు గ్రామ సర్పంచ్ తార్య నాయక్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో జరిగిన గ్రామసభలో జిల్లా అధికారులతో పాటు సర్పంచ్, ఇతర అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ తర్య నాయక్ మాట్లాడుతూ... మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను గెలిచిన తర్వాత ఇప్పటికే చాలా వరకు సమస్యలు పరిష్కరించానని, మిగిలిన సమస్యల సైతం పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నామని,నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లు ,మురికి కాలువల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.గ్రామస్తులకు శుద్ధమైన తాగునీరు అందించడానికి గాను గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని ,ఈ ప్లాంటును త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.గ్రామంలో మొదటి విడతగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి కావచ్చయని త్వరలో రెండో విడత ఇల్లు మంజూరు అవుతాయని సర్పంచ్ తెలిపారు.పూరి గుడిసెల్లో నివాసముంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు. అంతకుముందు పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ తో పాటు ఎంపీడీవో సజీలుద్దీన్,ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి







లక్ష్మి,ఉపసర్పంచ్ ఈశ్వర్, వార్డు సభ్యులు శ్రీవాణిల భాగ్యలక్ష్మి ,సాలి భీమ్లా హాజరైనారు.

## బదిలీపై వెళ్తున్న సీనియర్ పి.ఓ వంశీకి ఘన సన్మానం..



**మందమర్రి,జూన్10(సూర్యరేఖ)**మందమర్రి ఏరియా నుంచి భూపాలపల్లి ఏరియాకు బదిలీపై వెళ్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ (పి.ఓ) వంశీని జీఎం ఆఫీస్ ఏఐటీయూసీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు వంశీకి శాలువా కప్పి,జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు,మందమర్రి ఏరియాలో విధులు నిర్వహించిన కాలంలో వంశీ కార్మికులు, ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పరిపాలనా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని కొనియాడారు.భూపాలపల్లి ఏరియాలో కూడా ఆయన సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్కేపీ బ్రాంచి కార్యదర్శి అక్బర్ అలీ, జీఎం చర్చల ప్రతినిధి సీవీ రమణ,జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ సృజన గీతిక,కమిటీ సభ్యులు జ్యోతి, జలధి, లక్ష్మణ్, లక్కాకుల శ్రీనివాస్‌తో పాటు దేవులపల్లి శ్రీనివాస్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలి చిన్నారి మృతి..

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్





**బెల్లంపల్లి,జూన్10(సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన ఎమర్ల శేఖర్ కుమార్తె చిన్నారి సునిత్ర ప్రమాదవశాత్తు ఇల్లు కూలిపోవడంతో దుర్మరణం చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న వెంటనే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చిన్నారి పార్థివ దేహానికి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...చిన్నారి మృతి తనను కలచివేసిందని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం ద్వారా అందాల్సిన అన్ని సహాయాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.

## మరిపెడలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి..

మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి,కమిషనర్ నరేష్ కి వినతి పత్రం అందజేసిన పట్టణ యువత..



**మరిపెడ,జూన్10 (సూర్యరేఖ)**మరిపెడ పట్టణంలో యువతకు క్రీడా సౌలభ్యం,కాంపిటేటివ్ పరీక్షల పోటీ సన్నదానికి మినీ స్టేడియం,గ్రంథాలయం ఏర్పాటు చేయాలని 14వ వార్డు కౌన్సిలర్ జాటోతు సురేష్,పట్టణ యువత చైర్పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి,కమిషనర్ నరేష్ రెడ్డికి బుధవారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మరిపెడ మున్సిపాలిటీ రోజురోజుకీ అంచలంచలుగా ఎదుగుతూ పెద్ద పట్టణాలకు దీటుగా నిలబడుతున్న తరుణంలో మున్సిపాలిటీకి ఒక క్రీడాస్థలం కూడా లేకపోవడం శోచనీయమన్నారు.స్టేడియం స్థలం లేకపోవడంతో పోలీస్ శిక్షణకి తయారయ్యే అభ్యర్థులు, క్రీడాకారులు,ఉదయపు నడక చేసేవారికి ఇబ్బంది పడుతున్నారు అన్నారు.మినీ స్టేడియానికి స్థలాన్ని కేటాయించి దాని అభివృద్ధికి దోహదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సన్రైస్ క్రికెట్ క్లబ్ సభ్యులు బోడ రవి,అశోక్,దసరా,హరీష్, అన్వేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం..






## భీమారంలో సీసీ కెమెరాల ప్రారంభం..

## అరైవ్ అలైవ్'తో రోడ్డు భద్రతపై అవగాహన

**చెన్నూర్,జూన్10(సూర్యరేఖ)** భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 44 సీసీ కెమెరాలను రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...ఆధునిక పోలీసింగ్‌లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని,నేరాల నియంత్రణతో పాటు ట్రాఫిక్ నిర్వహణకు కూడా అవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత సమాజ నిర్మాణానికి పోలీసుశాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, జైపూర్ సీఐ నవీన్ కుమార్,భీమారం ఎస్ఐ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట డంప్ యార్డ్‌కు విముక్తి..

# బయో మైనింగ్‌తో చెత్త కొండల అంతం..





**రామాయంపేట,జూన్10(సూర్యరేఖ)** సంవత్సరాలుగా పేరుకుపోయి పర్యావరణానికి ముప్పుగా,ప్రజారోగ్యానికి శాపంగా మారిన రామాయంపేట మున్సిపల్ డంప్ యార్డ్‌కు విముక్తి కలిగించే దిశగా కీలక అడుగు పడింది.చెత్త కొండలుగా మారిన లెగసీ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి,కాలుష్యానికి చెక్ పెట్టేందుకు బయో మైనింగ్ ప్రక్రియ ప్రారంభానికి రంగం సిద్ధమవుతోంది.ఈ నేపథ్యంలో మునిసిపల్ కమిషనర్ ఎ.రవీందర్ ఆధ్వర్యంలో డంప్ యార్డ్‌లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.ఈ పరిశీలనలో బయో మైనింగ్ పనులను చేపట్టనున్న సృష్టి కాంటెక్ సంస్థ ప్రతినిధి సుమిత్ పాల్గొన్నారు.డంప్ యార్డ్‌లో పేరుకుపోయిన వ్యర్థాల పరిమాణం, విస్తీర్ణం, వాటి స్వభావం, పర్యావరణంపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర అవగాహన కోసం ఆధునిక డ్రోన్ కెమెరాల సహాయంతో వైమానిక చిత్రాలు,వీడియోలను సేకరించారు.ఈ విజువల్స్ ఆధారంగా డంప్ యార్డ్‌లో ఉన్న లెగసీ వ్యర్థాల పరిమాణాన్ని ఖచ్చితంగా నిర్ధారించి, బయో మైనింగ్ అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు.ఈ సందర్భంగా సృష్టి కాంటెక్ సంస్థ ప్రతినిధులు వారం రోజుల్లో సమగ్ర లెగసీ వెస్ట్ అసెస్‌మెంట్ రిపోర్ట్‌ను మునిసిపాలిటీకి సమర్పిస్తామని తెలిపారు. నివేదిక అందిన వెంటనే బయో మైనింగ్ ప్రక్రియ ప్రారంభించి, సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి పునర్వినియోగానికి అనువైన పదార్థాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, మిగిలిన వ్యర్థాలను శాశ్వతంగా నిర్వీర్యం చేసే చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ ఎ.రవీందర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు బయో మైనింగ్ ప్రక్రియను వేగవంతంగా అమలు చేసి డంప్ యార్డ్‌ను పూర్తిగా శుభ్రపరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతమైతే డంప్ యార్డ్ వల్ల ఏర్పడుతున్న వాయు,భూగర్భ జల కాలుష్య సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు,పర్యావరణ సమతుల్యతకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.పరిశీలన కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎన్. వనిత,మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక గ్రామ సభలు..





**మరిపెడ,జూన్10(సూర్యరేఖ)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం గ్రామ సభలను ఘనంగా నిర్వహించారు.మండలంలోని స్టేజి తండ గ్రామ పంచాయతీలో సర్పంచ్ జాటోత్ అమ్మి బీమా నాయక్,అనేపురం గ్రామంలో సర్పంచ్ మల్లికంటి వసుమతి యాకన్న,వెంకట్యా తండాలో గుగులోత్ కాంతి అమ్రు నాయక్,ఎల్లంపేట గ్రామంలో సర్పంచ్ గండి రాధమ్మ,సోమ్లా తండాలో బూయి పాప నాయక్, బోట్యా తండాలో బానోత్ విజయ కౌర్ కిషన్ సింగ్,లక్ష్మ తండాలో సర్పంచ్ బానోత్ కర్ణ నాయక్,బాల్య తండాలో సర్పంచ్ జరుపుల కాలు నాయక్,నీలికుర్తిలో సర్పంచ్ తొట్టి గౌతం, నేతావత్, పర్కజాల తండాలో సర్పంచ్ బానోత్ కొండయ్య,బురికి తండాలో సర్పంచ్ అజ్మీరా జ్యోతి వీరన్న, రేఖ్యా తండాలో సర్పంచ్ బోడ బద్రు నాయక్ ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు.ఆయా గ్రామ సభల్లో సీఐ పవన్ కుమార్, ఎస్ఐలు గంద్రాతి సతీష్,ప్రభాకర్ రెడ్డి, మహబూబీ,ఏఎస్ఐ మహేందర్,ఎంపీఓ సోమ్లాల్, వ్యవసాయ,ఆరోగ్య శాఖల అధికారులు,వివిధ శాఖల అధికారులు ఈ సభలలో పాల్గొని మార్పిడి,మహిళల భద్రత మరియు స్త్రీ సంక్షేమ కార్యక్రమం,వర్షాకాల సన్నద్ధతలో భాగంగా శానిటేషన్,సైడ్ డ్రైన్ ల పూడిక తీత,పొదల తొలగింపు,త్రాగు నీరు,జల సంరక్ష-మన సంరక్షణ,ఘన వ్యర్థాల నిర్వహణ,మొక్కల పెంపకం,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,రోడ్డు భద్రత (అరైవ్ అలైవ్)మరియు నో డ్రగ్స్,విపత్తు నిర్వహణ,తడి,పొడి వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు.రానున్న వర్షాకాలం నేపథ్యంలో వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత,పరిసరాల శుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఏఈ ఓలు,వివిధ శాఖల అధికారులు,అంగన్‌వాడీ టీచర్లు,ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు, ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐకార్-ఐఐఆర్ఆర్ తాత్కాలిక డైరెక్టర్ గా డాక్టర్ ఎం.శ్రీనివాసప్రసాద్



**రాజేంద్రనగర్,జూన్10(సూర్యరేఖ)**భారతీయ వరిపరిశోధనా సంస్థ (ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్)పంట రక్షణ విభాగం అధిపతి,ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శ్రీనివాస్ ప్రసాద్ న్యూ ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి వారి ఉత్తర్వుల మేరకు సంస్థ తాత్కాలిక సంచాలకులుగా బాధ్యతలను స్వీకరించారు.డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ వరి పంటలో వ్యాధి నిర్వాహణ రంగంలో విశేష అనుభవం కలిగిన శాస్త్రవేత్త కావడం విశేషం.వరి బ్లాస్ట్ వ్యాధి నివారణలో ఆయన దేశంలోనే ప్రముఖ నిపుణులు.ఈ వ్యాధి వ్యాప్తి,విషాణు వైవిధ్యం,సమగ్ర నివారణ విషయాలలో ఆయన చేసిన పరిశోధనలు దేశ వరి సేద్యానికి ఎనలేని మేలు చేశాయి.అంతేకాకుండా డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ జాతీయ,అంతర్జాతీయ సమాలోచిత పత్రికలలో పెద్ద సంఖ్యలో పరిశోధన వ్యాసాలు ప్రచురించారు.వరి పాథాలజీలో పలువురు పరిశోధనా విద్యార్థులకు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. జాతీయ, అంతర్జాతీయ సహకార పరిశోధనా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని,వరి వ్యాధి నిర్వహణపై జరిగిన పలు శాస్త్రీయ సభలలో భారతదేశ ప్రతినిధిగా పనిచేశారు.తాత్కాలిక సంచాలకులుగా డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ భారతీయ వరి పరిశోధనా సంస్థకు శాస్త్రీయ ,పరిపాలనా నాయకత్వం అందించనున్నారు.భారతీయ వరి పరిశోధనా సంస్థలో పంట ఉత్పత్తి విభాగాధిపతి డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు, సంస్థలోని శాస్త్రవేత్తలు,సాంకేతిక,పరిపాలనా సిబ్బంది తరఫున డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ కు ఈ ముఖ్యమైన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో ఐఐఆర్ఆర్ మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతుందని పలువురు విశ్వాసం వ్యక్తం చేశారు

## ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ గృహిణి ఆత్మహత్య



**రాజేంద్రనగర్,జూన్10(సూర్యరేఖ)** ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..లక్ష్మీగూడ ప్రాంతంలోని రాజీవ్ గృహకల్పలో నివాసముండే రేష్మాబేగం(25) అనే యువతి ప్రేమ వివాహం చేసుకుంది. కొంతకాలంగా ఆమె ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలుస్తుంది.ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన రేష్మాబేగం మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు .ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు.



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,జూన్10 (సూర్యరేఖ )**రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి గోడౌన్ లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు ,కంట్రోల్ యూనిట్లు,వీవీప్యాట్ యంత్రాలు ఎన్నికల సామగ్రి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈవీఎంల నిర్వహణ,భద్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ...ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శ కాలకు అనుగుణంగా ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత, సంరక్షణ, నిర్వహణలో నిర్దేశిత విధానాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.తదనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించి,వారి సమక్షంలోనే గోడౌన్‌కు సీల్ వేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్,తహసీల్దార్,ఈవీఎం గోడౌన్ ఇన్‌చార్జి శ్రీబొమ్మ రాములు,ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో ప్రత్యేక వార్డు సభలు..

వార్డు అభివృద్ధిలక్ష్యంగా ప్రజలకు అవగాహన.. సమస్యల పరిష్కారానికి అధికారుల భరోసా..

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రామయంపేట మున్సిపాలిటీలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించి అభివృద్ధి పారిశుధ్యం తాగునీరు విద్యుత్ వ్యవసాయ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అధికార యంత్రాంగం ప్రజలతో నేరుగా మమేకమైంది.










**రామాయంపేట,జూన్10(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీలో బుధవారం ప్రత్యేక వార్డు సభలను నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు మరియు మున్సిపల్ కమిషనర్ ఏ.రవీందర్ అధ్యక్షతన 1, 6, 7 వార్డులకు సంబంధించిన సభలు నిర్వహించబడినాయి.ఏడవ వార్డుకు సంబంధించిన సభను గొల్పర్తిలో నిర్వహించగా, ఒకటో మరియు ఆరో వార్డులకు సంబంధించిన వార్డు సభలను ఎస్సీ కాలనీలోని పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డుల అభివృద్ధి పనులు,పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, తడి చెత్త--పొడి చెత్త వేరు చేయడం,ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ, వ్యవసాయ సంబంధిత అంశాలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు .ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, పుట్టి సందీప్,గుగులోతు రవి, జంగంపల్లి శంకర్ గౌడ్, దేవుని రంజిత్, డాకి శ్యామల, కో-ఆప్షన్ సభ్యులు దేమే యాదగిరి, గౌస్ పాషా,మున్సిపల్ మేనేజర్ రఘువరన్, మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చారిత్రాత్మక పరిపాలనకు బీజేపీ కృతజ్ఞతలు..







**రామాయంపేట,జూన్10: (సూర్యరేఖ)** దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ,అభివృద్ధి సంక్షేమ పాలనతో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రధానమంత్రుల లో అత్యధిక కాలం పాటు పదవిలో కొనసాగిన నాయకుల జాబితాలో మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించి 4,399 రోజుల పరిపాలన పూర్తి చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు దేశ ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నరేంద్ర మోడీ గత 12 సంవత్సరాలుగా దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం ,జాతీయ భద్రత, మౌలిక వసతుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తూ అనేక సంస్కరణలు చేపట్టారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధానమంత్రి ఆవాస్ యోజన,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, స్వచ్ఛ భారత్ మిషన్,జన్ ధన్ యోజన, అటల్ బీమా పథకం, ఉజ్వల యోజన ద్వారా పేద మహిళలకు ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భద్రత, జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సదుపాయాలు, సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రోత్సాహం,పేదల గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం, దేశవ్యాప్తంగా విద్యుత్ సౌకర్యాల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణం, పేద పిల్లలకు ఉచిత టీకాలు,జీఎస్టీ అమలు, ఆర్టికల్ 370 రద్దు వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు దేశ అభివృద్ధికి దోహదపడ్డాయని తెలిపారు .దేశంలోని చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా "సబ్ కా సాథ్ -- సబ్ కా వికాస్ -- సబ్ కా విశ్వాస్--సబ్ కా ప్రయాస్" అనే సిద్ధాంతంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని ,భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా ప్రధానమంత్రి మోడీ నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామాయం పేట పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య, యాదగిరి, దంతప ˇల్లి సర్పంచ్ బాలరాజ్,రాయిలాపూర్ ఉపసర్పంచ్ ప్రశాంత్, రామాయంపేట పట్టణ కౌన్సిలర్ శంకర్ గౌడ్, ప్రెసిడెంట్ కన్నయ్య, నాగరాజు,అనిల్,ఓబీసీ మోర్చా నాయకులు రాజేంద్ర ప్రసాద్,చింతల శేఖర్, మండల మాజీ అధ్యక్షుడు దయానంద రెడ్డి, రామాయంపేట పట్టణ మాజీ అధ్యక్షులు భానుచందర్,సీనియర్ నాయకులు దోమకొండ రాములు,నందిగామ నవీన్,బీసీ కాలనీ నాయకుడు అరుణ్,యాదగిరి యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి సాదుల నాగరాజు,సోషల్ మీడియా మండల నాయకుడు శేఖర్, అక్కన్నపేట రాగి అనిల్ కుమార్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి..

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

మరిపెడలో బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం..





**మరిపెడ,జూన్10(సూర్యరేఖ)** పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుడిపుడి నవీన్ రావు గెస్ట్ హౌస్‌లో బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్.రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని,ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు.రానున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామడుగు అచ్యుత రావు,మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న,నాయకులు గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్,ఓలాద్రి మల్లారెడ్డి,నూకల గౌతమ్ రెడ్డి, బజ్జూరి పిచ్చి రెడ్డి,తోట లాలయ్య,గుగులోత్ రవి నాయక్,సంకినేని మంగపతి రావు,శ్రీరెడ్డి భిక్షం రెడ్డి,కత్తెరసాల విద్యాసాగర్,కాలు నాయక్, హరి నాయక్, బానోతు పాండునాయక్, రఘు,రామచంద్రయ్య,కిషోర్,నాగిరెడ్డి వెంకట్ రెడ్డి,ధారాసింగ్,చక్కల శ్రీను,నూతక్కి నరసింహారావు,భరత్,నామ సైదులు,భాస్కర్, బాలాజీ, లతీఫ్,మక్సూద్,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానిగా మోడీ పన్నెండేళ్ల ప్రయాణం..

పూర్తి చేసుకోవడంతో ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ నాయకులు





**రాజేంద్రనగర్,జూన్10(సూర్యరేఖ)** భారత ప్రధానిగా గత పన్నెండు సంవత్సరాలుగా ప్రధాని మోడీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వై.శ్రీధర్,జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ లు అన్నారు.ప్రజల విశ్వాసంతో వరుసగా 12 సంవత్సరాలుగా భారత ప్రధానిగా సేవలందిస్తూ,దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వ ప్రయాణానికి కృతజ్ఞతగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఆ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ పాండురంగ శివ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రేమావతిపేట గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ..ఇదే స్ఫూర్తితో మరిన్ని రోజుల్లో పాలనను కొనసాగించడం జరుగుతుందన్నారు.ప్రధాని మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధిలో ముందుకు సాగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి అధ్యక్షుడు వినయ్ రెడ్డి,సోల్కర్ రెడ్డి,కోరని సదానంద్,డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,సరిత రెడ్డి,వేణుగోపాల్,భవాని దాస్,ఈశ్వర్,మురళీమోహన్,నారతం రెడ్డి,ఆగపల్లి నరసింహ,యాదగిరి యాదవ్,రఘు ముదిరాజ్,శశికాంత్, రూపేష్ శుక్ల,యాదయ్య,మధుసూదన్ రెడ్డి,నరసింహ,రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన--ప్రగతిప్రణాళికలో భాగంగా 23వ వార్డులో గ్రామ సభ..




**మందమర్రి,జూన్10(సూర్యరేఖ)** ప్రజాసమస్యల పరిష్కారం,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రి పట్టణంలోని 23వ వార్డులో గ్రామ సభ నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సూచనల మేరకు నిర్వహించిన ఈ సభలో వార్డు ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు.ప్రజల నుంచి వచ్చిన వినతులు,సూచనలను అధికారులు నమోదు చేసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామ సభ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ లింగయ్య, ఆర్పీలు భాగ్యలక్ష్మి,సరస్వతి,ఆశా వర్కర్ రజిత, సమాఖ్య అధ్యక్షులు బండి ఉష,పోషంపెల్లి స్రవంతి, కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్,ఎర్ర రాజు, దుర్గం ప్రభాకర్,సోదరి తిరుపతి,దాసరి రాజ్‌కుమార్, దుర్గం దుర్గయ్య,జక్కం సత్యం,వడ్లకొండ రంజిత్ గౌడ్, సత్యం, అజయ్,తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై అవగాహన లేని బీఎల్ఓలను తొలగించాలి..

రంగారెడ్డి జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్ మల్లారెడ్డి



**రాజేంద్రనగర్,జూన్10(సూర్యరేఖ)**బీఎల్ఓను కేటాయించిన బూతులలో కొంతమంది బీఎల్ఓలు సరిగా పనిచేయడం లేదని,ఎస్ఐఆర్ ప్రక్రియ సక్రమంగా జరిగే అవకాశం లేదని,ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్ మల్లారెడ్డి ఆర్డీవో శ్రీధర్‌ను కోరారు.ఈ మేరకు ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సరిగా అవగాహన లేని బీఎల్ఓను తక్షణమే తొలగించి కొత్త వాళ్ళను నియమించాలని కోరారు.కొంతమంది బీఎల్ఓకు మ్యాపింగ్ అవగాహన,ఎలా చేయాలో కూడా తెలియడం లేదన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమం చాలా పెద్ద యజ్ఞం కాబట్టి బీఎల్ఓ చాలా ముఖ్యమైన భూమిక పోషిస్తారని,కావున అవగాహన,చదువుకున్న వారిని నియమించాలని ఆర్డీవోను కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎస్ఐఆర్ కన్వీనర్ మల్లేష్ యాదవ్,బీజేపీ ఆఫీస్ సెక్రటరీ విజయ్ కుమార్,హరి కిషన్ జి,బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్, మల్లేష్ చారి పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

**జోనల్ కమిషనర్‌ను కలిసి కోరిన టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్**

**రాజేంద్రనగర్,జూన్10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో నెలకోన్న డ్రైనేజ్,రోడ్లు, పారిశుద్ధ్యం,స్మశానవాటికలు,వీధి కుక్కలు,వీధి దీపాలు,ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్ జోనల్ కమిషనర్ ను కోరారు.ఈ మేరకు ఆయన మంగళవారం జోనల్ కమిషనర్ ను ఉస్కెమూరి విజయ్ కుమార్ జోనల్ కమిషనర్ ను కలిసి పత్రికా వికటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ..డివిజన్లో డైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని,మురుగు నీరు రోడ్లపై నిలిచిపోతుందని,దుర్యాసనలతో పాటు డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వారు తెలిపారు.అనేక రోడ్లు గుంటలతో అధ్వానంగా మారి వాహనదారులు,విద్యార్థులు, ఉద్యోగులు ,కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పారిశుద్ధ్య నిర్వాహణ సక్రమంగా లేకపోవడం వల్ల చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయని,చెత్తను సకాలంలో తొలగించకపోవడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని తెలిపారు. స్మశాన వాటికలలో కనీస సదుపాయాలు లేకపోవడంతో అంత్యక్రియలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని,చిన్నపిల్లలు,మహిళలు,వృద్ధులు భయాందోళనలో జీవిస్తున్నారని,కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అనేక ప్రాంతాల్లో వీధిదీపాలు పనిచేయక రాత్రి సమయలతో చీకటి నెలకుంటుందని,దీని పల్ల భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.ప్రజల నుంచి పన్నులు,వివిధ రకాల చార్జీలు పసూలు చేస్తునప్పటికీ మాలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం కనిపించడం బాధాకరమని అయన అన్నారు.ఇప్పటికైనా జోనల్ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి డివిజన్లో పర్యటించి ప్రజల



సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి,డ్రైనేజీ మరమ్మతులు,రోడ్ల అభివృద్ధి,చెత్త తొలగింపు,స్మశాన వాటికల అభివృద్ధి,వీధి కుక్కల నియంత్రణ,వీధి దీపాల ఏర్పాటు,ఇతర ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలి

**పేదలకు ఇళ్ల స్థలాలు,మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**సిపిఐ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్**

**రంగారెడ్డిజిల్లా,జూన్10(సూర్యరేఖ):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని,నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని,అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల వల్ల పేద,మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని అన్నారు.పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు సబ్సిడీపై రేషన్ వస్తువులను అందించాలని,మార్కెట్‌లో నల్లబజారు,కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి గృహ సమస్యను పరిష్కరించాలని కోరారు.అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 215 నుండి 225 వరకు ఉన్న భూదాన భూమిలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న కుటుంబాలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం జనగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.గుడిసెవాసులకు విద్యుత్,మంచినీరు,రహదారులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.చేవెళ్ల మండలం పరిధిలోని సర్వే నెంబర్ 75లో నాలుగు ఎకరాల భూమిలో గత మూడు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద కుటుంబాలందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహేశ్వరం మండలం నాగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 166లో ప్రభుత్వ భూమికి సంబంధించి 2009 మంది లబ్ధిదారులకు మంజూరైన పట్టాల ప్రకారం భూములపై కబ్జా కల్పించాలని కోరారు.అలాగే



కొడ్గూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 237లో 2008 సంవత్సరంలో 74 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు పొజిషన్ చూపించలేదని,వెంటనే భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు.చౌదరిగూడ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 142 లో 142 మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేసినప్పటికీ భూమిపై హక్కు కల్పించలేదని,వెంటనే పొజిషన్ చూపించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు..ఈ ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ్ రవీంద్రాచారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,పుస్తకాల నర్సింగరావు,పానుగంటి పర్వతాలు,ముత్యాల యాదిరెడ్డి,ఓరుగంటి యాదయ్య,పైమీద రామకృష్ణ, బుద్ధుల జంగయ్య,సిపిఐ సీనియర్ నాయకులు కాల్వ నరసింహ,జి ల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి,పబ్బతి లక్ష్మణ్,బాతురాజు నరసింహ, నరసింహారెడ్డి,పల్నాటి యాదయ్య,ఆర్ యాదగిరి,ఎంఏ రియాజ్,నీలమ్మ,వడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పన్నెళ్ల పాలన పూర్తి చేసుకోవడంతో ప్రత్యేక పూజలు..

**పాల్గొన్న బీజేపీ నాయకులు**

**రాజేంద్రనగర్,జూన్10(సూర్యరేఖ)** ప్రధాని మోడీ సారధ్యంలో దేశం అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని భారతీయ జనతా పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.ప్రధాని మోడీ 12ఏళ్ల పాలన పూర్తి కావడంతో వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పూజ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంగాల్లో అభివృద్ధి సాధించిందని,పేదల సంక్షేమం,మౌలిక వసతుల అభివృద్ధి,డిజిటల్ ఇండియా,జాతీయ భద్రత,మహిళా సాధికారత,రైతు సంక్షేమం వంటి అనేక రంగాల్లో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు .ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలన భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడే యుగంగా నిలిచిపోతుందని,“వికసిత భారత్ -- 2047” లక్ష్య సాధనకు ప్రతి బీజేపీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేయగా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా పార్లమెంట్



కన్వీనర్ జోగు రవి,ఓబీసీ స్టేట్ లీడర్ అడికే రాజు,అడికే మహేందర్,బల్ల శ్రీనివాస్ యాదవ్,గూడూరి అంజి,వల్లూరి శ్రీనివాస్,జేఎం శ్రీనివాస్, నిఖిల్,జే.వినయ్,రాఘవేంద్రరెడ్డి,వినయ్ రెడ్డి,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల సహకారంతోనే గ్రామల అభివృద్ధి..

**స్టేజీ తండా సర్పంచ్ జాటోత్ అమ్మి భీమా నాయక్**

**యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి..**

**ఎస్ఐ మహబూబీ**





**మరిపెడ,జూన్10 (సూర్యరేఖ)** గ్రామస్తుల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ జాటోత్ అమ్మి భీమా నాయక్ అన్నారు.ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్టేజీ తండా గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అమ్మి భీమా నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో పంట మార్పిడి,మహిళల భద్రత మరియు స్త్రీసంక్షేమ కార్యక్రమం,వర్షాకాల సన్నద్ధతలో భాగంగా శానిటేషన్,సైడ్ డ్రైన్ ల పూడిక తీత,పొదల తొలగింపు,త్రాగునీరు ,జలసంరక్ష-మన సంరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ,మొక్కల పెంపకం ,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, రోడ్డు భద్రత (అరైవ్ అలైవ్) మరియు నో డ్రగ్స్,విపత్తు నిర్వహణ, తడి,పొడి వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తడి,పొడి చెత్తపై అవగాహన కల్పించారు.వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు,జాగ్రత్తలపై వివిధ సూచనలు చేశారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత,గ్రామాలలోని సమస్యలు,అభివృద్ధి అవసరాలు ,సంక్షేమ పథకాల అమలు,వైద్యం,విద్య,పంట మార్పిడి విధానం,ఫార్మర్ రిజిస్ట్రేషన్, పచ్చిరొట్ట విత్తనాల సాగు, సేంద్రియ వ్యవసాయం,నానో యూరియా, డిఏపి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ..గ్రామ పంచాయతీలో తాగునీరు,పారిశుద్ధ్యం, రహదారులు, వీధిదీ పాలు, విద్య,వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.రానున్న వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,ప్రతి ఒక్కరూ పరిసరాల,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని,గ్రామసభల ద్వారా తీసుకునే నిర్ణయాలు గ్రామ ప్రగతికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ మహబూబి మాట్లాడుతూ..సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు, కార్యదర్శి,గ్రామ పెద్దలు,అంగన్ వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**కరీంనగర్** : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూర ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బర్త్ డే కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.మానకొండూర్ లో…మానకొండూర్ మండల కేంద్రంలోనే కాకుండా కొండపలకల, గంగిపల్లి,వన్నారం, గట్టుదుద్దెనపల్లి,చెంజర్ల, ,నిజాయితీ గూడెం, పెద్దూరుపల్లి,ఖాదరగూడెం ,వన్నారం, రంగపేట, కెల్లేడు, మద్దికుంట, వేగురవెల్లి, ఊటూరు,పచ్చునూరు,వెల్ది, సదాశివపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేశారు.బాణసంచా కాల్చారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, గొల్లెన కుమార్, బుర్ర శ్రీధర్, రామడుగు హరీశ్, దూలం దేవేంద్ర, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, వరాలచారి, జేడి శ్యామ్, బుర్ర శ్రీకాంత్,కనకం కుమార్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఏఎంసీ,సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలో…శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పీసీసీ సభ్యుడు,మాజీ జడ్పీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కొత్తగట్టు టెంపుల్ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉప్పుగళ్ల మల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కె .చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.తిమ్మాపూర్ మండలంలో…తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి,తమ్మనవేణి రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713